

16లో...

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 14, ఆగస్టు 2022 | 16 పేజీలు



వివరాలు లోపలి పేజీల్లో..

# త్రివర్ణ శోభితం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తిరంగా ర్యాలీ

ఖమ్మంలో రెండు కిలో మీటర్ల పొడవు జెండాతో భారీ ర్యాలీ

పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 75వ స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం తిరంగా ర్యాలీలు ఘనంగా జరిగాయి. ప్రజలు మూడు రంగుల జెండాతో వీధుల్లో ర్యాలీలు నిర్వహించారు. భారత్ మాతాకీ జై అనే నినాదాలతో గ్రామాలు, పట్టణాలు మార్మోగాయి. ఖమ్మం, కొత్తగూడెం జిల్లా కేంద్రాల్లో జరిగిన కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, భద్రాద్రి జిల్లా కలెక్టర్ అనుదీప్, ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణుఎస్ వారియర్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

2 లో..

## రియల్ ఎస్టేట్.. దందా

అక్రమ వెంచర్లకు అండ ఎవరు.?

జిల్లాలో వెలుస్తున్న అక్రమ వెంచర్లు

1/70 చట్టాన్ని తుంగలో తొక్కుతున్న వైనం

అధికారుల కనుసన్నల్లోనే అన్ని జరుగుతున్నాయా.?

కొత్తగూడెం- ప్రభాతవార్త: పారిశ్రామికంగా దినదినాభివృద్ధి చెందుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తి ఏజెన్సీ గిరిజన ప్రాంతం. అయితే ఇక్కడ ఎక్కువగా 1/70 చట్టం పరిధిలోనే భూములు ఉంటాయి. అయినా కానీ యథేచ్ఛగా రియల్ ఎస్టేట్ దందా కొనసాగుతోంది. రిజిస్ట్రేషన్ ఏరియా అని నమ్మబలుకుతూ ఏజెన్సీలోని భూములను ప్లాట్లుగా మార్చి చట్టానికి విరుద్ధంగా అమ్మకాలు జరుపుతున్నారు. రియల్ ఎస్టేట్ దారులకు జిల్లా ఒక మంచి లాభాలను నిచ్చే నిధిలా మారిపోయింది. దర్జాగా దందా జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. అన్ని తామే అంటూ 1/70 ప్రాంతాల్లోనూ అక్రమ వెంచర్లు వెలుస్తున్నాయి.



2 లో..

## ఇంకెన్నాళ్ళీ 'వస్త్ర'బంధనం

2లో...



## భద్రాద్రి పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమిద్దాం

-సీపీఎం రిలే నిరాహార దీక్షలను ప్రారంభించిన ఎమ్మెల్యే, పట్టణ ప్రముఖులు

-సంఘీభావం తెలిపిన సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

-మద్దతు తెలిపిన అఖిలపక్షం, ప్రజా, స్వచ్ఛంద సేవాసంఘాలు



## వచ్చే ఎన్నికల్లో కూడా పోటీ చేస్తా



2 లో..

కేసీఆర్ పిలుపు మేరకు స్వాతంత్ర్యం వచ్చింది...!

నోరు జారిన ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

స్వాతంత్ర్య సమరయోధుల్లో కేసీఆర్ ఉన్నారా.?

ఎమ్మెల్యే వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు

నాపై ఓడిపోయిన వ్యక్తి పగటికలలు కంటున్నాడు

నేనెందుకు రాజీనామా చేస్తా

కచ్చితంగా కొత్తగూడెం నుంచే తిరిగి పోటీ చేస్తా

సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీస్సులు ఉన్నాయి : వనమా

కొత్తగూడెం, ఆగస్టు 13 - ప్రభాతవార్త: ఐదు సంవత్సరాల పూర్తి కాలం ఎమ్మెల్యేగా నేనే ఉంటా... వచ్చే ఎన్నికల్లో కూడా పోటీ చేస్తా... నేను గెలిచిన నాటి నుంచి నాపై ఓడిపోయిన వ్యక్తి గ్లోబల్ ప్రచారాలతో ప్రజలను గందరగోళ పరుస్తూ పగటికలలు కంటున్నాడని కొత్తగూడెం నియోజకవర్గ

# నూతన రియల్ ఎస్టేట్ దందా

**(మొదటి పేజీ తరువాయి..)**

వీటన్నింటినీ అధికారులు సైతం తలవంచి తిరుగుతున్నారా... అంటే అవుననే చెప్పక తప్పదు.. ముఖ్యంగా పారిశ్రామిక ప్రాంతాలను ఎంచుకొని ఈ రియల్ దందా సాగుతోంది. అగ్రికల్చర్ ల్యాండ్ అని నాన్ అగ్రికల్చర్ ల్యాండ్‌గా కన్వర్షన్ చేయకుండానే వెంచర్ల పేరుతో కోట్లలో దందా నడిపిస్తున్నారు. జిల్లా కేంద్రంతో పాటు ఐదు నియోజకవర్గాల పరిధిలోని ఏజెన్సీ మండలోల్ల ఉన్న భూములు సైతం అక్రమ వెంచర్లు వెలువడుతున్నాయి. అయినా కానీ అధికారులు మొద్దునిద్ర వీడటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**– అక్రమ వెంచర్లకు అండ ఎవరు.?**

ఇల్లు కట్టాలంటే పునాధి గట్టిగా ఉండాల్సిందే... ఎందుకంటే పునాధి గట్టిగా లేకపోతే ఇల్లు నిలువదు... వెంటనే కూలిపోతుంది... అసలు పునాధి లేకుండా ఇల్లు కట్టడం అసాధ్యం... అలానే... అక్రమ వెంచర్లకు పునాధిగా ఎవరి అండ లేకపోతే ఈ దందా ఇంత జోరుగా సాగదు... ఎవరో కానీ వెనుకండి నడిపించడం వల్లనే ఇంతలా జిల్లా వ్యాప్తంగా అక్రమ వెంచర్లు వెలుస్తున్నాయంటూ ప్రజలు వాపోతున్నారు. అయితే వారి వెంట ఉండి నడిపించేది ఎవరనేది మాత్రం తెలియడం లేదు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులా... నాయకులా... లేదా అధికారులే వెన్నంటే ఉండి ఇలా చేయిస్తున్నారా అనే విషయాలు మాత్రం ఇంకా బహిర్గతం కావడం లేదు. అక్రమ వెంచర్లు కుప్పలు తెప్పలుగా వెలుస్తున్నా అధికారులు మాత్రం వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పారిశ్రామిక ప్రాంతంలో ఎక్కువగా ఉద్యోగస్తులు ఉంటారని... వారు రిటైర్మెంట్ తరువాత... ఉద్యోగంలో ఉన్నప్పుడే ప్లాట్లు కొనుగోలు చేసుకొని ఉద్యోగ విరమణ తరువాత ఇల్లు కట్టించుకుంటారని అందరికీ తెలిసిందే. అయితే వారిని దృష్టిలో ఉంచుకొని అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసుకొని ఉద్యోగులను నిలువునా మోసం చేస్తున్నారు...రెండు రోజుల క్రితం కొనుగోలు చేసిన ప్లాట్... మూడో రోజున మరొకరికి అమ్మేస్తున్నారా... ఇలా ఒక్కో ప్లాట్‌ను ఇద్దరు ముగ్గురికి చూపిస్తూ... విక్రయించుకొని దర్జాగా డబ్బులు సంపాదించుకుంటున్నారని బాధితులు వాపోతున్నారు.

**– 1/70 చట్టాన్ని తుంగలో తొక్కుతున్న వైనం**

పూర్తి ఏజెన్సీ గిరిజన జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అధికారులు, రియల్టర్లు 1/70 చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారు. ఎందుకంటే గిరిజనుల భూములను విక్రయించవద్దు.. కొనుగోలు చేయవద్దనే నిబంధన ఉంది. కానీ కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు గిరిజనుల భూములను గిరిజనేతరుల భూమలుగా తప్పుడు పత్రాలు సృష్టించి కొనుగోలు దారులను మరింతగా మోసం చేస్తున్నారు. ఎందుకంటే గిరిజనుల భూములంటే ఎవరూ కొనేందుకు ముందుకు రారని వారికి తెలుసు కాబట్టి. అధికారులకు ఎంతో కొంత లంచం ఇచ్చి తప్పుడు పత్రాలు సృష్టించి మరీ విక్రయాలు చేస్తున్నారు. అయితే ప్లాట్లు కొనుగోలు చేసిన తరువాత ఆ స్థలంలో ఇంటి నిర్మాణం చేయడానికి వెళ్లే వారికి చుక్కలెదురవుతున్నాయి. ఎందుకంటే ఆ భూమికి సంబంధించి అసలైన వారు అక్కడికి వచ్చి ఇది తమ భూమి... మీకు ఎవరు అమ్మారు... అంటూ ఎదురుతిరగడంతో కొనుగోలు చేసిన వారు తాము నిలువునా మోసపోయినట్లు గ్రహించి లబోదిబో మంటున్నారు. ఇదేంటి.. మా డబ్బులు మాకు తిరిగి ఇవ్వండి అంటూ... సదరు వ్యక్తులను అడిగినా... మీకు ఒకసారి అమ్మిన తరువాత అది మీ సమస్య.. మాది కాదు... మీరే పరిష్కరించుకోవాలి అంటూ సమాధానాలు ఇవ్వడంతో కొనుగోలు చేసిన బాధితులు మాత్రం ఏం చేయాలో తెలియక లబోదిబోమంటున్నారు.

**– అధికారుల కనుసన్నల్లోనే అన్ని జరుగుతున్నాయా.?**

రియల్ ఎస్టేట్ దందా మూడు పువ్వులు.. ఆరు కాయలుగా కొనసాగుతుందంటే అందుకు కారణం అధికారుల అండదండలే అంటూ చెప్పకనే చెప్తున్నారు. నిరుపేదలు, ఇళ్లస్థలాలు లేని వారు ప్రభుత్వ స్థలాల్లో కొంత జాగాను చదునుచేసుకొని ఇళ్లు నిర్మించుకొని జీవనం సాగిస్తుంటే... అధికారులు మాత్రం రాత్రికి రాత్రే, తెల్లవారు జామున సమయాల్లో దాడులు చేసి ఆ ఇంటిని కూల్చివేయడం చేస్తుంటారు. ఇలా నిరుపేదలపై కక్ష్య సాధించే అధికారులకు జిల్లాలో జరుగుతున్న అక్రమ రియల్ ఎస్టేట్ దందా కనపడటం లేదా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇదంతా అధికారులే దగ్గరుండి చేయిస్తున్నారంటూ ప్రజలు చెప్తున్నారు. లేకపోతే ఇంత దర్జాగా కబ్జాలు, అక్రమ రియల్ ఎస్టేట్ దందా జరుగుతున్నా అధికారులు కళ్లుమూసుకొని ఉన్నారంటూ ఆరోపణలు చేస్తున్నారు. ఏది ఏమైనా జిల్లా వ్యాప్తంగా అక్రమ రియల్ ఎస్టేట్ దందా కొనసాగుతోందని, లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఇంత తతంగం జరుగుతున్నా జిల్లా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# కేసీఆర్ పిలుపు మేరకు స్వాతంత్ర్యం వచ్చింది...!

**పాల్వంచ, ఆగస్టు 13 – ప్రభాతవార్త:**

"మన కేసీఆర్ గారి పిలుపు మేరకు 75 సంవత్స రాల క్రితం భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది..." అంటూ నియోజ కవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తన ప్రసంగం లో నోరు జారారు... అంటే గౌరవ ఎమ్మెల్యే గారికి అసలు స్వాతంత్ర్య సమరయోధులు ఎవరో కూడా తెలియదా.? అంటూ పలువురు ఆరోపణలు చేస్తున్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడితే... ఆయనను ఏకంగా భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడినట్లుగా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అభివర్ణించడం పలు విమర్శలు తావిస్తోంది... ఒక ప్రజా ప్రతినిధి అయి ఉండి కూడా స్వాతంత్ర్య సమరయోధుల గురించి చెప్పకుండా... తనకు కేసీఆర్ పట్ల ఉన్న అభిమానాన్ని అందరికీ తెలియజేయాలని అనుకున్నారో ఏమో కానీ మైక్ పట్టుకొని మరీ అందరికీ వినపడేలా చెప్పడంతో అందరూ ఆశ్చర్యానికి గురయ్యారు. అంటే సీఎం కేసీఆర్ స్వాతంత్ర్య సమరయోధుల సమకాలిన వ్యక్తిగా... వారితో పాటు స్వాతంత్ర్యం కోసం పోరాడినట్లుగా చెప్పడంతో... అసలు ఎమ్మెల్యే కావాలనే చెప్పారా.. లేక ఉద్దేశపూర్వకంగా చెప్పి ఉంటారా.. అసలు అక్కడ జరిగే కార్యక్రమం ఏంటో కూడా తెలియకుండా పాల్గొని తన పార్టీ మీటింగ్‌లా భావించి కేసీఆర్‌ని పొగడాలని అనుకున్నారో ఏమో కానీ... కేసీఆర్ పిలుపు మేరకు స్వాతంత్ర్యం వచ్చిందని చెప్పడంతో పలువురు ఎమ్మెల్యే వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాను నోరు జారిన విషయాన్ని కూడా ఆయన తెలుసుకోకుండానే ఆ ప్రసంగాన్ని కొనసాగించడం ఏంటని పలువురు చెప్తున్నారు. స్వాతంత్ర్యం కోసం గాంధీజీ, చాచా నెహ్రూ, వల్లభాయ్ పటేల్, సుభాష్‌చంద్రబోస్ ఇలా ఎందరో మహనీయులు చేసిన పోరాటాన్ని మర్చిపోవడం విడ్డూరంగా ఉందని చెప్తున్నారు. ఒక సాదాసీదా వ్యక్తి... అసలు తనకు స్వాతంత్ర్యం అంటే ఏంటో కూడా తెలియని వ్యక్తి ఇలా మాట్లాడితే ఏమైనా అనుకోవచ్చు కానీ... ఒక గౌరవ ప్రధమైన స్థానంలో ఉన్న ఎమ్మెల్యే ఈ రకంగా మాట్లాడం ఏంటని పలువురు మండిపడుతున్నారు.

**– కేసీఆర్ పిలుపు మేరకు స్వాతంత్ర్యం వచ్చింది...!**

" సీఎం కేసీఆర్ పిలుపు మేరకు అభివృద్ధి కార్యక్రమాలు... ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్తున్నాం... సీఎం కేసీఆర్ ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం... సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు... సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుంది..." ఇలా రాజకీయ నాయకులు అన్ని సమావేశాల్లో సీఎం కేసీఆర్ గురించి ప్రస్తావిస్తారు... రాష్ట్రంలో అధికార పార్టీ చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పొగుడుతారు... కానీ భారత స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల సందర్భంగా జరిగిన ర్యాలీలో పాల్గొన్న మన నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు "సీఎం కేసీఆర్ పిలుపు మేరకు 75 సంవత్సరాల క్రితం స్వాతంత్ర్యం వచ్చింది...' అంటూ మొదలు పెట్టడంతో... అసలు సీఎం కేసీఆర్‌కు, స్వాతంత్ర్యానికి సంబంధం ఏంటని, ఆయన్ని జాతిపితగా చిత్రీకరిస్తు ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు జాతిపితతో పాటు స్వాతంత్ర్య సమరయోధులను అవమానించినట్లేనని పలువురు చెప్తున్నారు. అయితే నియోజకవర్గ ఎమ్మెల్యే హోదాలో ఉన్న వ్యక్తి ఇలా మాట్లాడటం సరికాదని, స్వాతంత్ర్య సమరయోధులు ఎవరో ఆయనకు తెలియదా అంటూ పలువురు చెప్తున్నారు. స్వాతంత్ర్యం కోసం గాంధీజి చేసింది ఏమీ లేదా... కేవలం కేసీఆర్ పిలుపు మేరకే స్వాతంత్ర్యం వచ్చిందా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అందరి సమక్షంలో నోరుజారీ ఇలా మాట్లాడటం సరికాదని, ఇది స్వాతంత్ర్య సమరయోధులను అగౌరవపర్చినట్లేనని పలువురు భావిస్తున్నారు.

– అవగాహన లేని వ్యక్తి ఎమ్మెల్యే వనమా: టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ ఎమ్మెల్యే వనమాకు ఏబీసీడీలు కూడా తెలియవు. స్వాతంత్ర్యం సమయంలో కేసీఆర్ వయస్సు ఎంత. ఆయన పిలుపు మేరకు స్వాతంత్ర్యం రావడం ఏంటి. చిన్నపిల్లల్లా మాట్లడవ్దు. అవగాహన లేని వ్యక్తి ఎమ్మెల్యే. కమీషన్లు తీసుకోవడం, మాయమాటలు చెప్పడం, మోసాలు చేయడం మాత్రమే వారికి తెలుసు. దేశ చరిత్ర గురించి, దేశ నాయకుల గురించి వారికేం తెలుసు. అయాన మహాత్మా గాంధీ నేతృత్వంలో అహింసా పద్ధతిలోనే స్వాతంత్ర్యం వచ్చింది. గాంధీని చంపింది గాడ్సే... అతను బీజేపీకి చెందిన వాడు. కానీ ఇప్పుడు మేమే స్వాతంత్ర్యం తెచ్చామని బీజేపీ నాయకులు, కాదు మేమే తెచ్చామని టీఆర్ఎస్ నాయకులు చెప్పుకుంటున్నారు. మరీ ఇంత దారుణంగా మాట్లాడవద్దు.

# భద్రాద్రి పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమిద్దాం

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

యుద్ద ప్రాతిపదికన గోదావరి కరకట్ట పొడిగింపుకు చర్యలు చేపట్టాలని, పోలవరం ముంపుపై నిపుణులతో కమిటీ వేయాలని, ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలుపుతై కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలుపుతూ కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం ఆర్డినెన్స్ తేవాలని, ముఖ్యంమత్రి ప్రకటించిన రూ.1000కోట్ల నిధులు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ సీపీయం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యలో శని, ఆదివారాలలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు భద్రాచలం శాసన సభ్యులు పొదెం వీరయ్య, భద్రాచలం పట్టణ ప్రముఖులు పాకాల దుర్గా ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీయం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ.నర్సా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభ సభలో ఎమ్మెల్యే ఈ ప్రాంత అభివృద్ధిలో సీపీయం శాసనసభ్యుల కృషి ఎంతో ఉందని, కరకట్ట పొడిగింపు, ఐదు పంచాయతీలపై, పోలవరం ముంపుపై శాసనసభ్యునిగా అసెంబ్లీలో కొట్లాడతానని , బయట మీరో పోరాడాలని పిలుపునిచ్చారు. సీపీయం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ .. పోలవరం ముంపు ప్రమాదం నుండి భద్రాచలం నియోజక వర్గం కాపాడాలని ఆనాడే సున్నం రాజయ్య నేతృత్వంలో పాదయాత్ర నిర్వహించడం జరిగిందని, నాటి ప్రభుత్వం ప్రజా ఉద్యమంపై కాల్పులు జరిపి వందలాది మందిపై కేసులు పెట్టి జైళ్ళకు పంపారని, అమర జీవితం ఉన్న సమయంలో నాటి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి భద్రాచలం గోదావరి కరకట్ట నిర్మాణంలో కృషి చేశారని, ఆ కరకట్టే నేడు భద్రాచలం పట్టణం తీవ్రంగా నష్టపోకుండా కాపాడాందని అన్నారు. కరకట్ట ఎత్తు పెంచి పొడిగించడం ద్వారా భద్రాచలం ముంపు నుండి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచలం భవిష్యత్తు కోసం ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలిపేందుకు కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో వెంటనే ఆర్డినెన్స్ తీసుకురావాలని అన్నారు. భద్రాచలం పట్టణ పరిరక్షణ కోసం సీపీయం నిర్వహిస్తున్న ఈ రిలే నిరాహార దీక్షలకు సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి సునీల్, తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యదర్శి కుంచాల రాజారాం, సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ప్రజాపంద నాయకులు కెచ్చెల కల్పనలు సంఘీభావం తెలుపుతూ మాట్లాడారు. భద్రాద్రి రక్షణ కోసం జరిగే ఉద్యమానికి స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున మద్దతును తెలిపాయి. ఐఎంఏ అధ్యక్షులు డా.సుదర్శన్‌రావు, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు పరిమి సోమశేఖర్, ప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నర్సింహాచారి, లయన్ యోగి సూర్యనారాయణ, పట్టణ ప్రముఖులు ధనేశ్వ రరావు, డా.ఎన్. సత్యం, తాళ్ళపూడి రాము, లయన్ మాధవరెడ్డి, గ్రీన్ భద్రాద్రి వ్యవస్థాపక అధ్యక్షులు భూపతిరావు, కృష్ణార్జునరావు, నాగరాజు, రిటైర్ట్‌సంఘం బాధ్యులు భూషణరావు, ఆల్ ఫించనర్స్ యూనియర్ నాయకులు హరినాద్, మంగయ్యలు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏ.జే.రమేష్, సీపీయం సీనియర్ నాయకులు జీ.ఎస్.శంకర్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు సరియన్ కోటేశ్వరరావు, ఎం.రేణుక, భూక్యా రమేష్, సరియం రాజమ్మ, పట్టణ నాయకులు వై.వెంకట రామారావు, పీ.సంతోష్‌కుమార్, నాదెళ్ళ లీలావతి, డీ.లక్ష్మి, కుంజా శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడగం శ్రీను, బోగాల శ్రీనివాసరెడ్డి, సరెళ్ళ నరేష్, సీపీ ఐ నాయకులు సాయికుమార్, శివాజీ తదితరులు పాల్గొన్నారు. మొదటి రో జు దీక్షలో సీపీయం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యు లు బండారు శరత్‌బాబు, సున్నం గంగ, పట్టణ కమిటీ సభ్యులు బి.కుసుమ, వుస్తెల జ్యోతి, జీ.లక్ష్మీకాంత్, జీవనజ్యోతి, శాఖ కార్యదర్శులు పట్టణ కమిటీ సభ్యులు కూర్చున్నారు.

# వచ్చే ఎన్నికల్లో కూడా పోటీ చేస్తా...

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం బస్టాండ్ సెంటర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తాను రాజీనామా చేస్తాననే గ్లోబల్ ప్రచారాలను పూర్తిగా ఖండిస్తున్నానని, తాను రాజీనామా చేసేది అసలు ఉత్పన్నమే కాదని, నేనెందుకు రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. నేను కోర్టులో కేసు వేశాను. ఈ నెలలో వనమా పదవి పోద్ది... వచ్చే నెలలో అయిపోద్ది.. అని ఏను గెలిచిన మూడున్నర సంవత్సరాల దగ్గర నుంచి గ్లోబల్ ప్రచారాలు చేస్తూ అబూత కల్పనలతో కాలం వెళ్లబుచ్చుతున్నాడని అన్నారు. కోర్టులో ఉన్న వ్యవహారాన్ని బయటకు ఈడుస్తూ పబ్బం గడుపుకుంటున్నాడని, మాకు న్యాయస్థానంపై పూర్తి నమ్మకం ఉందని, కానీ సదరు ఓడిపోయిన కుట్రదారుడు ప్రజలను మోసం చేసే విధంగా, తప్పుదారి పట్టించే విధంగా చేస్తూ వనమా పని అయిపోయిందని, త్వరలోనే కోర్టులో వ్యతిరేకంగా తీర్పు వస్తుందని, అని కొన్ని ప్రసార సాధనాలకు లీకులు అందిస్తూ కుట్రలు చేస్తున్నాడని అన్నారు. తాను నియోజకవర్గంలోనే నెలకు 27 రోజులు ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని, అనేక ప్రజాభ్యుదయ కార్యక్రమాలు చేస్తున్నానని, రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమని, కానీ గెలిచినప్పుడు ప్రజలతో ఉండటం, ఓడినప్పుడు ప్రజలకు దూరంగా ఉండటం తన నైజం కాదని అన్నారు. గెలిచినా, ఓడినా 40 సంవత్సరాల నుంచి ప్రజలతోనే, ప్రజల మధ్యలోనే ఉంటున్నానని, 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ఇంత వాడినయ్యానని, 18 సంవత్సరాలుగా సర్పంచ్‌గా, నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నానంటే అది ప్రజల మద్దతు అభిమానం ఉండబట్టే జరిగిందని అన్నారు. ఎవరికో భయపడి వెనుకడుగు వేసే వాడిని కాదని, ఖచ్చితంగా వచ్చే ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని, నాకు కేసీఆర్, కేటీఆర్ ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయని స్పష్టం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రతీ బస్తీ, ప్రతీ వార్డులో నేను చేసిన అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనిపిస్తుందని, ఏ కరెంట్ స్తంభాన్ని అడిగినా, ఏ రోడ్డును చూసినా వనమా అంటే ఏమిటో కనపడుతుందని, పనిగట్టుకొని నామీద, నా కుటుంబం మీద అబండాలు వేసి నా కుటుంబాన్ని అబాసుపాలు చేద్దామనే వాళ్లకి నా అభివృద్ధి సరైన సమాధానమని అన్నారు. అభివృద్ధి అంటేనే వనమా... వనమా అంటేనే అభివృద్ధి అని స్పష్టం చేశారు.

# ఆచూకీ లేని మృతదేహానికి అంత్యక్రియలు

## -4రోజుల క్రితం రైలునుండి పడి మృతిచెందిన యువకుడు

మధిర,ఆగస్టు13ప్రభాతవార్త

నాలుగురోజుల క్రితం మధిర జిఆర్‌పి రైల్వేపోలీస్‌స్టేషన్ పరిధిలోని తొండలగోపవరం స్టేషన్ ప్రాంతంలో రైలునుండి జారిపడి మృత్యువాత పడిన యువకుని(25) మృతదేహానికి మధిరకు చెందిన ఆదర్శటీం శనివారం అంత్యక్రియలు నిర్వహించింది. ప్రమాదంలో మృత్యువాత పడిన యువకుని మృతదేహాన్ని పంచనామా అనంతరం మధిర సిహెచ్‌సి ఆసుపత్రికి తరలించిన రైల్వే హెచ్‌సి ఎస్.వేణుగోపాల్‌రెడ్డి ఇక్కడి మార్చురీలో శవాన్ని భద్రపరిచారు. శవపంచనామా అనంతరం మృతదేహాన్ని సంబందీకులకు అప్పగించాల్సి ఉండగా, ఇతనికి సంబందించిన ఎటువంటి ఆధారము లభ్యంకాకపోవడం, మీడియా ద్వారా ప్రచారం జరిగినప్పటికీ ఎవరూ రాకపోవడంతో శనివారం అంత్యక్రియలను నిర్వహించేందుకు అధికారుల అనుమతి తీసుకున్నారు. ఈమేరకు గుర్తుతెలియని, అచూకీ లభ్యంకాని ఈశవానికి మధిర పట్టణానికి చెందిన ఆదర్శస్వచ్ఛంద సేవాసంస్థ బాద్యుడు యోష ఆధ్వర్యంలో టీంసభ్యులు హిందూ స్మశానవాటికలో అంత్యక్రియలను నిర్వహించారు.



## నేరాలు-దారుణాలు

## మాజీ జెడ్పీటీసీ కనకయ్య మృతి



తిరుమలాయపాలెం ఆగస్టు 12 ప్రభాతవార్త

సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పీటీసీ లంజపల్లి కనకయ్య ఆకస్మికంగా గుండెపోటుతో జూపెడ గ్రామంలో ఆయన నివాసంలో శుక్రవారం మృతిచెందారు. కనకయ్య మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ అంటే ఎనలేని అభిమానం. మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, రామిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేశాడు. జెడ్పీటీసీ, కాంగ్రెస్ నాయకుడిగా మండలంలోని ప్రతి పార్టీ నాయకుడికి సుపరిచితుడు. ఆయన మృతి చెందటం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మాజీ మంత్రి, టిపిసిసి ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మాధవిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు రాయల నాగేశ్వరరావు, బెల్లం శ్రీను, మండడి ఇజ్రాయిల్ పార్టీ నాయకులు అధికారులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## లాభాల వాటాను ఇప్పించిన వ్యక్తి కెఎల్ మహేంద్ర



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

సింగరేణిలో కార్మికులకు లాభాల వాటా హక్కును సాధించిన గొప్పవ్యక్తి మహేంద్ర అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య అన్నారు. ఈ మేరకు కెఎల్ మహేంద్ర 15వ వర్ధంతిని పురస్కరించుకుని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక పక్షపాతిగా మహేంద్ర అనేక ఉద్యమాలలో పాల్గొని కార్మికులకు అనేక హక్కులను సాధించిపెట్టారన్నారు. దేశంలోని కార్మిక సంఘాలకు అధ్యక్షుడిగా వ్యవహరిస్తూ యాజమాన్యాలు కార్మికుల పట్ల అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కార్మికుల హక్కులకై నిరంతరం పోరాడిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఆయన చూపిన బాటలో ఆయన ఆశయాల సాధనకు ప్రతి కార్మికుడు, నాయకుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ శంకర్, ఉడుత ఐలయ్య, బందం నాగయ్య, నజీర్ అహ్మద్, కుమ్మరి రవిందర్, శంషుద్దీన్, బొల్లి కొమరయ్య, నెల్లి కొమరయ్య, బజారు ఆంజనేయులు, పోచయ్య, షరీఫ్, సామ్యూల్, అఫ్జల్, ప్రసాద్‌రెడ్డి, వడ్ల శ్రీనివాస్, వలి, బంటు యాదగిరి, బి.సత్యనారాయణ, ఏసయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఊట్లపల్లి పంచాయతీ గుమస్తా మృతి





అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 13 ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఊట్లపల్లి గ్రామ పంచాయతీ గుమస్తా ముప్పిడి వెంకటరత్నం(34) శనివారం రోడ్డు ప్రమాదంలో మరణించారు. మండల పరిధిలోని నారంవారిగూడెం కాలనీలో నివాసం ఉంటున్న ఆయన గత కొంతకాలంగా ఊట్లపల్లి పంచాయతీ గుమస్తాగా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం కూడా పంచాయతీలో జరిగిన వజ్రోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. సాయంత్రం ద్విచక్రవాహనంపై స్వగ్రామం బయలు దేరే క్రమంలో కారు ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే అతన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా పరిస్థితి విషమించి మరణిం చారు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వెంకటరత్నం మృతితో అటు నారంవారిగూడెం కాలనీతో పాటు ఊట్లపల్లి లో విషాదం నెలకొంది.

## మల్లెలమడుగులో రాఖీ సంబురాలు

అశ్వాపురం,ఆగస్టు13,ప్రభాతవార్త.

మల్లెలమడుగులో శనివారం రాఖీ పండుగ సంబురాలను పంచాయితీ కార్యదర్శి,ఫీల్డ్ అసిస్టెంట్ అంగన్‌వాడీ టీచర్లు ఘనంగా నిర్వహించారు. యెడెల్లి శ్రీనుకు అంగన్‌వాడీ టీచర్లు రాఖీ కట్టి తమ అభిమానాన్ని చాటారు.ఈ కార్యక్రమంలో రెడ్డి అరుణ,గద్దల నాగమణి, రావమ్మ, సాహితి, ఫీల్డ్ అసిస్టెంట్ వేల్పుల అమృత,వీఓఏ వేల్పుల కవిత,పంచాయితీ కార్యదర్శి బిందు,ఆశావర్కర్ లక్ష్మి పాల్గొన్నారు.

## రైలుకింద పడి వృద్ధురాలు మృతి

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 13 - ప్రభాతవార్త:

రైలుకింద పడివృద్ధురాలు మృతి చెందిన సంఘటన కొత్తగూడెంరైల్వే



స్టేషన్ పరిధిలో జరిగింది. శనివారం ఉదయం రైటర్‌బస్తీ గొల్లగూడెంకు చెందిన ఎండీ ఖుర్షీద్ బేగం (70) అనే వృద్ధురాలు ఆసరా పింఛన్ తీసుకోవడానికి బ్యాంకుకు వెళ్లిన అనంతరం కూరగాయలు తీసుకొని ఇంటికి తిరిగి వస్తూ కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద పట్టాలు దాటుతుండగా ప్రమాదశాత్తు గూడ్స్ రైలు కింద పడి మృతి చెందింది. ఆర్‌పిఎఫ్ ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## నాటుసారా విక్రయదారులపై బైండోవర్ కేసులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలో నాటుసారా అమ్ముతున్న ఏడుగురుపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీ.ఐ రహీంమున్నీసాభేగం విలేకర్లకు తెలిపారు. మండల పరిధిలోని దుమ్ముగూడెం, చిన్నబండిరేవు గ్రామాలలో నాటుసారాను విక్రయాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఎక్సైజ్ సిబ్బంది దాడి చేసి ఏడుగురుని అదుపులోకి తీసుకున్నామని, వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసి దుమ్ముగూడెం తహసిల్దార్ ముందు హాజరుపరిచినట్లు ఆమె తెలిపారు. నాటుసారా విక్రయాలు జరిపితే చట్ట పరంగా కఠిన చర్యలు చేపడుతామని ఆమె హెచ్చరించారు.

## వేతనాలు ఇవ్వాలంటూ సీఐటీయూ ధర్నా

ఇల్లెదు అర్బన్, ప్రభాతవార్త:

ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో డైలీ వేజ్, అవుట్ సోర్సింగ్ వర్కర్స్‌కు వెంటనే వేతనాలు చెల్లించాలంటూ సిఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. గత కొన్ని నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం వల్ల వర్కర్స్ అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేద వ్యక్త చేశారు. వెంటనే వర్కర్లకు నిలిచిన వేతనాలను అందించలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి తాళ్లూరి కృష్ణ, వర్కర్లు వసంత, సీతమ్మ, పొట్టెయ్య, స్వామి, రామస్వామి, తార, పద్మ, కృష్ణ, నాగలక్ష్మి, రాంబాయి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వికలాంగుల వేదిక ఖమ్మం అధ్యక్షుడిగా సరేందర్

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



తెలంగాణ వికలాంగుల వేదిక ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా బియ్యని సురేందర్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బొట్ల సుమతి, వ్యవస్థాపకులు మేకల సమ్మయ్య, రాష్ట్ర అధ్యక్షులు సుతారి రమేశ్‌లు ఆదేశాలను జారీ చేశారు. శనివారం ఈ మేరకు బియ్యని సరేందర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల హక్కులు, ఆత్మగౌరవం, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వికలాంగుల సంఘాలన్నింటిని సంఘటిత చేసి వికలాగుంల హక్కుల రక్షణకై కృషి చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా నియమించిన అందరికీ కృతజ్ఞతలను తెలియజేశారు. అంతే కాకుండా వికలాంగుల హక్కులు, ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాలను, వికలాంగులు ఎదుర్కొంటున్న సమ్యలపై నిరంతరం ఉద్యమిస్తానన్నారు.

## గడపగడపకు మువ్వన్నెల జెండా రెపరెపలాడాలి..

ఇల్లెందు, ప్రభాతవార్త :




గడపగడపకు మువ్వన్నెల జెండా రెపరెపలాడాలని, ప్రతి భారతీయుడు దేశభక్తిని గుండెలనిండా నింపుకోవాలని ఇదే స్ఫూర్తిని జీవితాంతం కొనసాగించాలని, హైకోర్టు, జిల్లా కోర్టు ఆదేశాలతో ఇల్లెందులో స్వతంత్ర వజ్రోత్సవ ఫ్రీడం ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఇల్లెందు జూనియర్ సివిల్ జడ్జి మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నుంచి గోవింద్ సెంటర్ మీదుగా, కొత్త బస్టాండ్, పాతబస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ముఖేష్ జనమంచి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఇందిర, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మహేష్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ దంతాల ఆనంద్, న్యాయవాదులు, ఇల్లెందు సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ బానోత్ రాజు, పోలీస్ సిబ్బంది, రెండు కోర్టుల సూపరిండెంట్స్ గుజ్జూరి శ్రీనివాస్, విజయలక్ష్మి, రెండు కోర్టుల సిబ్బంది, కోర్టు కాన్సిస్టేబుళ్లు, న్యాయవాద గుమస్తాలు ర్యాలీలో పాల్గొన్నారు.

## అక్రమ కలప పట్టివేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం అటవీ రేంజ్ పరిధిలోని పెద్ద నల్లబెల్లి గ్రామశివారులో అక్రమ కలప నిల్వ ఉంచారనే సమాచారం మేరకు దుమ్ముగూడెం అటవీ సిబ్బంది శనివారం దాడి చేసి టేకు దిమ్మలను స్వాధీన పరుచుకున్నారు. స్వాధీన పరుచుకున్న టేకు దిమ్మల విలువ సుమారు రూ. 2లక్షలు ఉంటుందని, ఈ కలపను భద్రాచలం రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు ఫారెస్టు రేంజ్ అధికారి కనకమ్మ విలేకర్లకు తెలిపారు.


**ABDULKALAM INSTITUTE OF TECHNOLOGICAL SCIENCES**
(Approved by AICTE New Delhi & Affiliated to JNTUH)
Vepalagadda(V),Sujathanagar,bhadradri kothagudem
**Cell No: 9885073548, 9963158182**

**SPOT ADMISSION TSPOLYCET-2022**

The students Qualified/Not qualified in **TSPOLYCET-2022** and not taken admission so far and secured 35% aggregate marks ith mathematics are informed to attend spot admission on 16.08.2022 at 10.00am at the college Office with all original certificates.1 set Xerox and prescribed fee. The spot admissions will be made as per the guidelines issued by the convener. **Courses offered: CSE, EEE, MECHANICAL, CIVIL, MINING.** - PRINCIPAL




## న్యాయస్థానం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య వజ్రోత్సవాలు

భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :




భద్రాచలం పట్టణంలో జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ సి.సురేష్ ఆధ్వర్యంలో 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా శనివారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఓమ్ శాంతి బృందం న్యాయమూర్తికి, న్యాయవాదులకు రాఖీలు కట్టి మిఠాయిలు పంచారు. ఆ తరువాత నేషనల్ లోక్ అథాలత్ కార్యక్రమంలో నిమగ్నం అయ్యారు. ప్రస్తుతం అన్ని రకాల కేసులు కలిపి సుమారు 500 అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ జయరాజు, ఏపీపీ సాంబదుర్గాభాయ్, సబ్ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణ, ఓం శాంతి సంఘం సభ్యులు, కోర్టు సిబ్బంది, ఎస్‌బీఐ బ్యాంకు ఆఫీసర్లు, లాయర్స్‌లు, కోర్టు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీడం కప్ కోసం ఆటల పోటీలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా దుమ్ముగూడెం మండల పరిధిలోని వివిధ రకాల ఆటల పోటీలు ప్రారంభోత్సవాన్ని దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మలు శనివారం ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాలలో ప్రారంభించారు. వివిధ రకాల పోటీలు కబడ్డీ, ఖోఖో, లాంగ్‌జంప్, తగ్గ్ఆఫ్ తదితర క్రీడలు నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో చంద్రమౌళి తెలిపారు. ఫ్రీడం కప్ కోసం శని, ఆదివారాలు ఈ ఆటల పోటీలు నిర్వహిస్తామని, మండలంలోని ఆసక్తి గల క్రీడాకారులు, ఈ ఆటల పోటీల్లో పాల్గొనవచ్చునని, వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్లగూడెం పాఠశాల హెచ్‌ఎం ఐ.రామారావు, ఎంపీవో ముత్యాలరావు, స్థానిక సర్పంచ్, ఉపసర్పంచ్, పలువురు ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## చర్లలో భారీ ఫ్రీడం ర్యాలీ

చర్ల, ప్రభాతవార్త :



స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని శనివారం చర్లలో భారీ ఫ్రీడం ర్యాలీ నిర్వహించారు. స్థానిక తహాసీల్దార్ కార్యలయం వద్ద ప్రారంభమయిన ర్యాలీను తహాసీల్దార్ భరణిబాబు, సిఐ ఆశోక్‌లు జెండా ఊపి ప్రాదంబించారు. భారత మాతాకి జై, జై బోలో స్వాతంత్ర్య భారత్‌కి జై అంటూ సాగిన ర్యాలీలో ముందు వరసలో సిఆర్‌పిఎఫ్ దళాలు త్రివర్ణ పతాకాలను చేత బూనగా అంబేద్కర్ సెంటర్, బస్టాండ్, గాందిబొమ్మ సెంటర్, పోలీసన స్టేషన్ మీదుగా సాగి గ్రంధాలయం వద్దకు చేరుకుంది. అనంతతరం కార్యక్రమంను ఉద్దేశించి పలువురు ప్రసంగించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, స్థానిక పౌరులు పాల్గొన్నారు.

## స్వర్ణత్సవ వేడుకలలో ప్రత్యేకతను చాటుకుంటున్న లిటిల్‌ఫ్లవర్స్ విద్యార్థులు

భద్రాచలం, ప్రభాతవార్త :

గత నాలుగు రోజుల నుండి వివిధ రూపాలలో స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న భద్రాచలం పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలు తమ ప్రత్యేకతను చాటుకుంటున్నాయి. ఉత్సవాలను ఉత్సాహవంతంగా నిర్వహించడమే కాక విద్యార్థిని, విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించేందుకు విద్యాసంస్థల యాజమాన్యం కృషి చేస్తున్నారు. దేశభక్తిని పెంపొందించేందుకు విద్యాసంస్థల యాజమాన్యం కృషి చేస్తున్నారు. దేశ స్వాతంత్ర్యం సంగ్రామం గురించి ప్రతి విద్యార్థికి తెలిసే విధంగా సెమినార్లు, ప్రత్యేక ఇష్టాగోష్టిలతో పాటు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారు. స్వర్ణోత్సవాలలో భాగంగా శనివారం పోలీసు శాఖ మరియు సీఆర్‌పీఎఫ్ సంయుక్తంగా నిర్వహించిన స్వర్ణోత్సవ ర్యాలీలో లిటిల్‌ఫ్లవర్స్ స్కూల్ విద్యార్థులు తమ



ప్రత్యేకతను చాటుకున్నారు.ఒక క్రమ పద్దతిలో క్రమశిక్షణతో ఓ చేత జాతీయ జెండాను పట్టుకుని జై జవాన్ జై కిసాన్, భారత్‌మాతాకీ జై అంటూ నినదిస్తూ విద్యార్థులు ప్రదర్శలో అగ్రభాగంలో నిలిచారు. లిటిఫ్లవర్స్ విద్యాసంస్థల పాఠశాల మరియు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొనగా విద్యాసంస్థల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు. ఈ నెల 22 వరకు వివిధ రూపాలలో స్వర్ణోత్సవాలు తమ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తామని డైరెక్టర్లు మాగంటి ప్రసాద్‌బాబు, రమేష్‌బాబులు తెలియజేశారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ ర్యాలీ

**-త్రివర్ణ పతకాలతో ర్యాలీ నిర్వహించిన అధికారులు, ప్రజలు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భారతదేశ స్వాతంత్ర్య వజ్రోత్సవాలు సందర్భంగా దుమ్ముగూడెం గ్రామపంచాయతీ, లక్ష్మీనగరం గ్రామపంచాయతీ, ములకపాడు, పంచాయతీల పరిధిలో మండల అధికారులు, ప్రజలు శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. త్రివర్ణ పతాకాన్ని చేత పడుకుని దుమ్ముగూడెం గ్రామం నుండి పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు విద్యార్థిని, విద్యార్థులు దుమ్ముగూడెం క్రాస్‌రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. అలాగే లక్ష్మీనగరం, ములకపాడు గ్రామానికి చెందిన అధికారులు, ప్రజలు ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించి దుమ్ముగూడెం క్రాస్‌రోడ్డు వద్ద త్రివర్ణ పతాకాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీలో తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీవో ముత్యాలరావు,దుమ్ముగూడెం సర్పంచ్ మడి రాజేష్, కార్యదర్శి సందీప్, గ్రామస్తులు వై.శ్రీనుబాబు, కే.సీతారామారావు, ఎస్సై హుస్సేన్ అహ్మద్, బైరెడ్డి సతీష్, సిఆర్‌పీఎఫ్ సిబ్బంది, ఈజీఎస్ ఏపీవో సుకన్య, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సాయికిషన్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలంలో రోడ్డు ప్రమాదానికి గురై భద్రాచలం నిఖిత హాస్పిటల్లో చికిత్స పొందుతున్న చూటూరు గ్రామానికి చెందిన వెట్టి వెంకటేష్‌కు అతిగా రక్తస్రావం అయ్యి పరిస్థితి విషమించడంలో అత్యవసరంగా రక్తం ఎక్కించాలని డాక్టర్లు చెప్పడంతో వెంటనే స్పందించిన సాయికిషన్ బ్లడ్ ఆర్గనైజేషన్ సభ్యులు సాయికిరణ్ ఏ పాజిటివ్ బ్లడ్‌ను రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బ్లడ్ ఆర్గనైజేషన్ సభ్యులు మాట్లాడుతూ .. తమ మిత్రుడు సాయికిషన్ జ్ఞాపకార్థంగా నూతనంగా ఏర్పాటు చేసిన బ్లడ్ ఆర్గనైజేషన్ మొదటి రక్తదానాన్ని తమ సోదరుడు సాయికిషన్ చేశాడని, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారు ఎవరైనా మా ఆర్గనైజైనేషన్ సభ్యులను ఆశ్రయిస్తే ఏ సమయంలోనైనా రక్తదానం చేస్తామని అన్నారు.



## ఐటీసీ వావ్ ఈశ్రీ, పంచాయతీ ఆధ్వర్యంలో తిరంగ ర్యాలీ

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా గ్రామపంచాయతీ మరియు ఐటీసీ వావ్ ఈశ్రీ ఫౌండేషన్ సంయుక్తంగా తిరంగ ర్యాలీని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంను గ్రామపంచాయతీ ఈవో వెంకటేశ్వర్లు ప్రారంభించారు. గ్రామపంచాయతీ కార్యాలయం నుండి పాత మార్కెట్ వద్ద కళాశాల గ్రౌండ్ వరకు సాగించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరిలు శ్రీకాంత్, నగేష్, సూపర్‌వైజర్‌లు ప్రేమ్‌కుమార్, సాయికుమార్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, రాయల రాములు, చంద్రశేఖర్,




గ్రామపంచాయతీ సిబ్బందితో పాటు ఐటీసీ వావ్ ఈశ్రీఫౌండేషన్ టీం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ రమ్య, ఎఫ్‌ఈలు రాజేశ్వరి, సౌజన్య, సీఆర్‌పీఎఫ్ పాల్గొన్నారు.

## జాతి సమైక్యతను చాటుతూ తిరంగా ర్యాలీ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ సందర్భంగా భద్రాద్రి కొత్త గూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని మొరం పల్లి బంజరు గ్రామ పంచాయతీలో 100 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి ప్రధాన రహదారిలోపు వీధుల్లో జాతీయ జెండాలు పట్టుకొని బోలో స్వతంత్ర్య భారత్‌కి జై, జై జవాన్ జై కిసాన్



అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది. 100 మీటర్ల పోడువు గల జాతీయ జెండా పట్టుకొని ర్యాలీ కొనసాగింది. లయబద్ధంగా వాయిజ్యం మ్రోగిస్తు జెండాలు పట్టుకొని ర్యాలీ ఘరంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, బూర్గంపహాడ్ తహసీల్దార్ భగవాన్ రెడ్డి, ఎస్ఐ సురేష్, ఎంపీడీఓ వివేక్, రాజకీయ నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తి నినాదాలతో కదంతొక్కిన ప్రజలు

## -వజ్రోత్సవాలలో భాగంగా 75అడుగుల జెండాతో భారీ ర్యాలీ - ఇంటింటా ఎగిరిన 'తిరంగాజెండా'

**-జాతీయోద్యమ స్ఫూర్తితోనే తెలంగాణ సాకారం :లింగాల**

ముువ్వన్నెల జెండా ఇంటింటా ఎగిరింది...ప్రతి ఒక్కరూ నేను భారతీయున్ని అని సగర్వంగా చాటిచెప్పేందుకు స్ఫూర్తిగా నిలిచారు...'తిరంగా నింగికి ఎగరంగా' అనే రీతిన వజ్రోత్సవ వేడుకలో జాతీయపతాకాన్ని చేబూనిన విద్యార్థులు, అధికారులు, యువకులు, ఉద్యోగులు మేరా భారత్‌మహాన్, వందేమాతరం, జైహింద్, భారత్‌మాతాకీజై అంటూ గళమెత్తి అడుగెనక అడుగేసారు...త్రివర్ణమయంగా మారిన పట్టణ వీధులు దేశభక్తి నినాదాలతో మధిర మార్మోగింది భరతమాత పులకించింది... దేశభక్తిని జాతీయసమైక్యతను చాటేలా శనివారం జరిగిన ఈ వేడుక మధిర గత చరిత్రను నేటితరానికి మరోమారు చాటిచెప్పింది...

మధిర,ఆగష్టు13 ప్రభాతవార్త

దేశ స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకుని శనివారం మధిరసర్కిల్ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రభుత్వశాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు, పలుస్వచ్ఛంద యువత సమిష్టిగా నిర్వహించిన 'తిరంగర్యాలీ' ఈప్రాంత చరిత్రను మరోసారి గమణంలోకి తీసుకువచ్చిందని చెప్పవచ్చు. తిరంగామార్చ్‌కు మధిర సిఐ ఒడ్డెబోయినమురళి నేతృత్వం వహించగా, జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ ప్రారంభించారు. పట్టణంలోని టివిఎం ఉన్నత పాఠశాల ఈర్యాలీ ప్రారంభమై పట్టణంలోని ప్రధానవీధుల నుండి ఫ్లైఓవర్ బ్రిడ్జి మీదుగా వైఎస్సార్ జంక్షన్ వరకు సాగింది. దేశస్వాతంత్ర్య పోరాట చరిత్రలో నిలిచిన ప్రముఖ నేతలను గుర్తుచేసే విధంగా వేషధారణలతో వచ్చిన చిన్నారులు ముందువరుసగా, వజ్రోత్సవాలకు ప్రతిరూపంగా 75మీటర్ల త్రివర్ణపతాకాన్ని పట్టుకుని విద్యార్థులు దేశభక్తి నినాదాలతో ముందు వరసలో వారి వెనుక అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, యువకులు, త్రివర్ణపతాకాలను చేతబూని వారిని అనుసరిస్తూ ముందుకుసాగారు. వైస్సార్ జంక్షన్ ప్రాంతంలో విద్యార్థులు 75సంఖ్యను ప్రస్ఫుటించేలా నిలుచుని జాతీయజెండాను చక్రంగా చేసి భరతమాతకు మానవహారపు వందనాలు తెలిపారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాల కమల్‌రాజ్ మాట్లాడుతూ నాటి మహాత్ముని అహింసా మార్గమపు జాతీయోద్యమస్ఫూర్తితోనే తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు ఉద్యమనేతగా సిఎం కెసిఆర్ అడుగులు వేసారన్నారు. దేశాన్ని బానిససంకెళ్ళనుండి విముక్తి జరిగి 75ఏళ్ళు గడుస్తున్న శుభసందర్భంలో దేశం యావత్తూ వజ్రోత్సవాలను నిర్వహించుకోవడం భారతీయులుగా గర్వపడే అంశమన్నారు. ఈఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తూ ఈప్రాంత గొప్పతనాన్ని చాటుతున్న మధిర అధికారులు, ఉద్యోగులు, అన్నివర్గాల ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ, వైద్య, పంచాయితీ రాజ్, విద్యుత్, విద్యాశాఖ, మెప్మా, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది, వివిధ ప్రయివేటు పాఠశాలలకు చెందిన విద్యార్థినీవిద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్యప్రతినిధులు పాల్గొన్నారు.







## భారత వజ్రోత్సవ ర్యాలీ సూపర్ సక్సెస్..

పెనుబల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త

భారత స్వాతంత్ర్య 75వ వజ్రోత్సవాల వేడుకల్లో భాగంగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదేశానుసారం శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన భారీ ర్యాలీ వేలాది మంది సకల జనులతో విజయవంతమైంది. ఈ ర్యాలీను పెనుబల్లి ఎంపిపి లక్కినేని అలైఖ్యా వినీల్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కుప్పెనకుంట్ల బిసి బాలుర పాఠశాల విద్యార్థులు, అడవిమల్లేల బాలికల పాఠశాల విద్యార్థినీల డప్పు వాయిద్యాలు ర్యాలీ నందు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 75 మీటర్ల పొడవైనా జాతీయ జెండాను రూపొందించడం, దానిని ర్యాలీలో ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా చెప్పవచ్చు. అదే విధంగా విద్యార్థినీ విద్యార్థులతో భారీ 75వ అంకెను ఏర్పాటు చేశారు. వియం. బంజర్‌లోని రింగ్ సెంటర్ నుండి ప్రారంభమైన ర్యాలి సెంటర్‌లోని నాలుగు రహదారుల మధ్య ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులతో, వివిధ శాఖల అధికారులతో, ఉపాధ్యాయులతో సకల జనుల సమ్మేళితం అయిన ఈ ర్యాలీ జాతీయ నినాదాలతో దిక్కులు బిక్కడిల్లాయి. అలాగే భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ సాగిన ఈ ర్యాలిలో అరుణోదయ మెరిట్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు దేశ నాయకుల వేషధారాణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్కినేని అలైఖ్య వినీల్, జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, తహశీల్దార్ రమాదేవి, ఎంపిడిఓ మహాలక్ష్మి, నాయకులు చీకటి రామారావు, చింతనిప్పు సత్యనారాయణ, పసుమర్తి వెంకటేశ్వరరావు, అబ్దుల్ సలాం, వివి. రామారావు, ఆచంటి శ్రీనివాసరావు, కోమటి వెంకటేశ్వరరావు, భూక్య ప్రసాద్, తావ్రా నాయక్, దొడ్డపనేని రవి, ఆళ్ళ అప్పారావు, పాకాల సీతారాములు, యలమర్తి నాగాంజనేయులు, చలమాల వితల్‌రావు తదితరులు పాల్గొన్నారు.





## కల్లూరులో 750 మీటర్ల జాతీయ జెండాతో భారీ ర్యాలీ..

కల్లూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త

కల్లూరు పట్టణం జై జవాన్.. జై కిసాన్.. భారత్ మాతాకు జై.. నినాదాలతో మారుమ్రోగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపులో భాగంగా సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షతన, కల్లూరు ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం కల్లూరులో నిర్వహించిన భారత వజ్రోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, విద్యాసంస్థలు, యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, సకలజనులు సమాహారంగా పట్టణంలో 750 మీటర్ల జాతీయ జెండాను చేతబూని కల్లూరు వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి ఆర్టీసి నూతన బస్టాండ్ వరకు ఏర్పాటు చేసిన భారత వజ్రోత్సవ భారీ ర్యాలీను సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. ముందుగా వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన వేదిక కార్యక్రమంలో గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినిలు పలు జాతీయ నాయకుల వేషదారణలతో చేసిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పలువురు స్థానిక గాయకులు దేశ భక్తి గీతాలను ఆలపించి ఆకట్టుకున్నారు. కల్లూరు గ్రామపంచాయితీ వారి ఆధ్వర్యంలో పట్టణంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్వతంత్ర్య దినోత్సవ తరహా శకటం ఆకర్షణగా నిలిచింది. ప్రతి ఒక్కరు త్రివర్ణ పతాకం చేతబూని దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, ఏసిపి వెంకటేష్, సిఐ హనూర్, ఎస్‌కె. కె. వెంకటేష్, తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపిడిఓ రవికుమార్, పలుశాఖల అధికారులతో పాటు ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, రై. స. స. ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, డీసీసీబీ డైరెక్టర్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, నాయకులు బొప్పన రామారావు, మద్దినేని శ్రీనివాసరావు, పలు విద్యా సంస్థల విద్యార్థినీ విద్యార్థులు, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వర్తక, వ్యాపార, వాణిజ్య సంఘాల నాయకులు, హిందూ, ముస్లిం, క్రైస్తవ సంఘాల నాయకులు, చేతి వృత్తులవారు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, కార్మికులు, అన్ని కులాల వారు, ర్యాలీను విజయవంతం చేశారు. ర్యాలీ విజయవంతం కావడానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు పేరుపేరునా సండ్ర ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.










## దేశభక్తిని చాటుతూ ర్యాలీ

ఖమ్మం రూరల్, ఆగస్టు 13 ప్రభాతవార్త:





భారత వజ్రోత్సవాలలో శనివారం వరంగల్ క్రాస్‌రోడ నుంచి జలగంనగర్ హనుమాన్ జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అ ర్యాలీలో తహశీల్దార్ సుమ, ఎంపిడిఓ అశోక్‌కుమార్, సిఐ శ్రీనివాస్, ఎసిపి ఆధ్వర్యంలో ర్యాలీ జరిపారు. ,రాజకీయ పక్షాల శ్రేణులు, అంగన్‌వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, వైద్య, పంచాయతీ, సెర్ప్, ఇజిఎస్, ఎంఆర్‌సి, గ్రామస్తులు, యువజనులు, మహిళలు త్రివర్ణ జెండాలను చేతపట్టి ప్లకార్డులను ప్రదర్శిస్తూ దేశభక్తి గీతాలతో గ్రామ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. 15న జెండా వందనం, 16న గీతాలాపన, 17న వృద్ధాశ్రమాల్లో పండ్ల పంపిణీ చేయాలని కోరారు.

## కామేపల్లిలో వజ్రోత్సవాల ర్యాలీ

కామేపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:





కామేపల్లిలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ అజ్మీరా రామదాసునాయక్, పంచాయతీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పక్షాల శ్రేణులు, పోలీసులు, మిషన్‌భగీరథ గ్రిడ్ విభాగం లైన్‌మెన్‌లు, అంగన్‌వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, వైద్య, పంచాయతీ, సెర్ప్, ఇజిఎస్, ఎంఆర్‌సి, గ్రామస్తులు, యువజనులు, మహిళలు త్రివర్ణ జెండాలను చేతపట్టి ప్లకార్డులను ప్రదర్శిస్తూ డీజే సౌండ్ సిస్టంలో దేశభక్తి గీతాలతో గ్రామ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం వద్ద ర్యాలీని ఎంపిపి బానోత్ నవనీతా రాందాస్, ఎంపిడివో షేక్ నిలార్ సాహెబ్, తాహశీల్దార్ జి.కృష్ణ, ఎస్సై అన్నం కిరణ్‌కుమార్, ఎంపివో జివిఎన్, ఏవివో ఎ.శ్రీరాణి, ఎంఇవో దుగ్గిరాల జయరాజు జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.






## ఎడవల్లి ఆధ్వర్యంలో ఆజాదీకా గౌరవ యాత్ర

*పాల్వంచ, ఆగస్టు 13 - ప్రభాతవార్త:*


దేశనాయకుల విగ్రహాలకు పూలమాల వేస్తున్న ఎడవల్లి

టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో 75వ స్వాతంత్ర దినోత్సవ ఆజాదికా అమృత్‌కా గౌరవ యాత్రను పాల్వంచలో నిర్వహించారు. సమరయోధులను స్మరించుకుంటూ మహాత్మాగాంధీ, లాల్ బహదూర్‌శాస్త్రీ, అంబేద్కర్, రాజీవ్‌గాంధీల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలో 7.5 కిలోమీటర్ల వరకు ఈ యాత్ర కొనసాగింది. పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, జలీల్, వీరయ్య చౌదరి, పూనెం అనుదీప్, భూక్యా రాములు, సూరిబాబు, చారీ, కిషన్ నాయక్, షఫీ, చారి, రాము నాయక్, లాల్‌సింగ్, బాలు నాయక్, బాలు, రాంబాబు, ఇమ్మడి వెంకన్న, సేవాలాల్ సభ్యులు పాల్గొన్నారు.



## రాజకీయ మనుగడ కోసం అధికార దుర్వినియోగం సమంజసమేనా

### - హెల్త్ డైరెక్టర్‌పై నరాల సత్యనారాయణ ఆగ్రహం

*కొత్తగూడెం, ఆగస్టు 13 - ప్రభాతవార్త:*



కేంద్ర ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేయడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వ నిధులను కూడా దుర్వినియోగం చేసినట్లు అనేక అభియోగాలు ఉన్న హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావుపై ప్రభుత్వం ఎందుకు ప్రేమ చూపుతుందో అర్థం కావడం లేదని వైఎస్సార్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నరాల సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఆయనపై ఉన్న అభియోగాలపై ఎంక్వైరీ కమీషన్ వేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఆయన హెల్త్ డైరెక్టర్ హోదాలో అధికార దుర్వినియోగం చేస్తున్నారని, ఏజెన్సీ ప్రాంతంలో నోటిఫికేషన్లు లేకుండా ఉద్యోగాలు ఇవ్వాలని సిఫార్సు లేఖలు ఇవ్వడం ద్వారా స్పష్టం అయినప్పటికీ సీఎం కేసీఆర్ వైద్య ఆరోగ్యశాఖా మంత్రి హరీష్‌రావులు ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే రాష్ట్రం ఎంతటి అవినీతి జాడ్యంలో కూరుకుపోయిందో తెలుస్తుందన్నారు. తన తండ్రి పేరుమీద పెట్టిన ట్రస్టుకు నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయో బహిరంగ పర్చాలని సవాల్ విసిరారు. అనేక అవినీతి ఆరోపనలు ఎదుర్కొంటున్న హెల్త్ డైరెక్టర్‌పై ఈడీ, సీబీఐ ఎంక్వైరీ వేయాలన్నారు.

# వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

*ములకలపల్లి, ఆగస్టు 13 - ప్రభాతవార్త:*



సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలను శనివారం ములకలపల్లి మండల కేంద్రంలో నిర్వహించారు. ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. అనంతరం త్రివర్ణ బెలూన్లను నింగిలోకి వదిలారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల నుంచి జేఈఈ మెయిన్స్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థిని అపర్ణను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోరంపుడి అప్పారావు, ఎంపీపీ మాట్ల నాగమణి, మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, సున్నం నాగమణి, సెనగపాటి అంజి, సర్పంచ్‌లు భద్రం, సుధీర్, పెంటయ్య, పామర్తి వెంకటేశ్వరరావు, తాటి ప్రవీణ్, మంగపతి, చందర్‌రావు, సీతారాములు, రాజారావు, సుధాకర్, నరాటి ప్రసాద్, మధు, బుజ్జి, రవి, సత్యనారాయణ, రాజేష్ పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఫ్రీడం ర్యాలీ

*జూలూరుపాడు, ఆగస్టు 13 - ప్రభాతవార్త:*



వజ్రోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని సెయింట్ ఆన్స్ స్కూల్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు శనివారం ఫ్రీడం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ విజయవంతం అయింది. స్వాతంత్ర్యం విశిష్టతను చాటేలా ఉదయం 8 గంటల నుంచి అధిక సంఖ్యలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని ర్యాలీలో భాగస్వాములయ్యారు. ఈ ర్యాలీని ఎంపిపి లావుడ్యా సోనీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లూధర్ విల్సన్, సీఐ వసంతకుమార్, ఎంపీడీవో తాళ్లూరి రవి, రేంజర్ ప్రసాదరావు, ఎంఈవో వెంకటేష్, ఎంపీవో రామారావు, గిర్దావర్ తిరుపతి, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుండాల వెంకటేశ్వర్లు మృతికి సంతాపం

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 13 - ప్రభాతవార్త:*



మున్సిపాలిటీలోని సన్యాసిబస్తీకి చెందిన గుండాల వెంకటేశ్వర్లు దశదిన కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు కూరపాటి రవీందర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు కనుకుంట్ల శ్రీనివాస్, ప్రసాద్, విజయ్, వినయ్, మెరుగు చింటూ, దామర్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల్లో ఫ్రీడం ర్యాలీ

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 13 - ప్రభాతవార్త:*

భారత స్వాతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా శనివారం కలెక్టర్ ఆదేశాల మేరకు రామవరం 8వ వార్డు పంజాబ్‌గడ్డలో ఫ్రీడం ర్యాలీ జరిగింది. కౌన్సిలర్ కంచర్ల జమలయ్య ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో రంగారావు, పాటి మోహన్‌రావు, దేవదాస్, హరినాథ్, నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న వార్డు ప్రజలు

## సేవాసమితి మహిళలకు ముగ్గుల పోటీలు

*కొత్తగూడెం, ఆగస్టు 13 - ప్రభాతవార్త:*



వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా సింగరేణి సేవా సమితి కార్పోరేట్ ఏరియా మహిళా సభ్యులకు శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక సీఈఆర్ క్లబ్‌లో జరిగిన పోటీలను ముఖ్య అతిథులుగా జీఎం పర్సనల్ బసవయ్య, సరస్వతి బసవయ్య దంపతులు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శారద, సీనియర్ పీవో బేతిరాజు, మునీల, సుందర్‌రాజు, షరీఫ్, సేవా సభ్యులు శ్రీలత, మీనాకుమారిలు పాల్గొన్నారు. అనంతరం ఫ్రీడం ర్యాలీని నిర్వహించారు. జాతీయ జెండాలు పంపిణీ చేశారు.

## స్వచ్ఛ ఆటో డ్రైవర్లకు సన్మానం

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 13 - ప్రభాతవార్త:*

ఈ-శ్రీ ఫౌండేషన్, ఐటీసీ వావ్, కొత్తగూడెం మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పొడి చెత్తసేకరణ కేంద్రాన్ని సందర్శించారు. అత్యధికంగా పొడి చెత్తను సేకరించినందుకు స్వచ్ఛ ఆటో డ్రైవర్లను సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్‌పరర్సన్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్ పరమేష్ యాదవ్, కో ఆర్డినేటర్ రవి, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.




## దేశభక్తిని చాటిన ఫ్రీడం ర్యాలీ

*సుజాతనగర్, ఆగస్టు 13 - ప్రభాతవార్త:*



దేశభక్తిని చాటేలా ఫ్రీడం రన్‌ను మండల కేంద్రంలో శనివారం నిర్వహించారు. ధన్వంతరి ఫార్మసీ కళాశాల నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు ఆ ర్యాలీ జరిగింది. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొనిఈ ర్యాలీని ప్రారంభించారు. 50 అడుగుల జాతీయ జెండా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీఐ రమాకాంత్, తహసీల్దార్ సునీల్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటలక్ష్మి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఫ్రీడం ర్యాలీ సక్సెస్

**- పాల్గొన్న ఎమ్మెల్యే వనమా**

పాల్వంచ, ఆగస్టు 13 - (ప్రభాతవార్త): పాల్వంచ పట్టణంలో నిర్వహించిన స్వాతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం ఫ్రీడం ర్యాలీని నిర్వహించారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని ఈ ర్యాలీని ప్రారంభించారు. పాఠశాలల విద్యార్థులు, యువతీ యువకులు, మహిళలు, పట్టణ ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఈ ర్యాలీని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రోహిత్‌రాజు, డీఎస్పీ సత్యనారాయణ, కమిషనర్ చింతా శ్రీకాంత్, తహసీల్దార్ రంగాప్రసాద్, వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, అనుబోస్ కళాశాల చైర్మన్ భరత్‌కృష్ణ, టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ, బీజేపీ నాయకులు, ఎస్పై నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.






## రాజీపడదగిన కేసుల పరిష్కారం కోసమే లోక్‌అదాలత్

కొత్తగూడెం లీగల్, ఆగస్టు 13 - (ప్రభాతవార్త):



రాజీపడదగిన కేసుల పరిష్కారం కోసమే లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా జడ్జి ఎం.సామ్‌శ్రీ అన్నారు., జాతీయ మెగా లోక్‌అదాలత్‌ను శనివారం కొత్తగూడెం కోర్టులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాజీపడదగిన కేసుల పరిష్కారం కోసం ఏర్పాటైన ఈ లోక్‌అదాలత్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు., కక్షిదారులకు సమయం డబ్బు ఆదా అవుతుందని, పల్లెల్లో కానీ, పట్టణాల్లో కానీ కలిసిమెలిసి ఉండే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు భానుమతి, రామారావు, కాసర్లగడ్డ దీప, ముద్దసాని నీలిమ, బార్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాద్‌రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాధాకృష్ణమూర్తి, అదనపు పీపీ లక్ష్మీ, ఏపీపీలు నాగరాజు, విశ్వశాంతి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## జనసందోహం...

**- పట్టణంలో విజయవంతంగా ఫ్రీడం ర్యాలీ**

పాల్వంచ, ఆగస్టు 13 - (ప్రభాతవార్త):



స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా పాల్వంచ పట్టణం మొత్తం జనసందోహంగా మారింది. శనివారం ఫ్రీడం ర్యాలీ నిర్వహించడంతో పట్టణంతో పాటు మండలంలోని అన్ని పంచాయతీల నుంచి ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, ప్రజలు భారీగా తరలి వచ్చారు. దీంతో పట్టణం కేంద్రం మొత్తం కిక్కిరిసింది. పోలీసులు, రెవెన్యూ, మున్సిపాలిటీ, వర్తక సంఘం, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నటరాజ్ సెంటర్ నుంచి శాస్త్రీరోడ్ మీదుగా రాజీవ్‌గాంధీ మార్కెట్ నుంచి బస్టాండ్ సెంటర్ మీదుగా, అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ జరిగింది. 75 అడుగుల సువర్ణపతాకంతో ఈ ప్రదర్శన చేశారు. కేఎల్‌ఆర్ చిన్నారుల చక్కటి భారత జాతీయ గీతంతో నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం బిస్కెట్లు, మంచినీళ్ల అందించారు.

## మండలంలో ఫ్రీడం ర్యాలీ

చుంచుపల్లి, ఆగస్టు 13 - (ప్రభాతవార్త):


ర్యాలీ చేస్తున్న దృశ్యం

వజ్రోత్సవ సంబురాల్లో భాగంగా చుంచుపల్లి మండలంలో ఫ్రీడం ర్యాలీని శనివారం నిర్వహించారు. అన్ని పంచాయతీల్లో విద్యార్థులు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, యువకులు, మహిళలు, వివిధ సామాజిక సేవా కార్యక్రమ వర్గాలు, స్కౌట్స్ అండ్ గైడ్స్ అందరూ పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేశారు. ఎంపీడీవో సకినాల రమేష్, ఎంపీవో గుంటిసత్యనారాయణ, ఏపీవో రఘుపతి, ఈసీ నాగరాజు, టీఏ అనీల్, వోఎస్ శాస్త్రీ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ జెండాలతో ర్యాలీ సక్సెస్

చంద్రుగొండ, ఆగస్టు 13 - (ప్రభాతవార్త):


మానవహారం చేస్తున్న విద్యార్థులు

వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు చంద్రుగొండ తహసీల్దార్ కార్యాలయం నుంచి ప్రధాన కేంద్రం వరకు జెండాలతో ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన సెంటర్‌లోనే మానవహారం చేపట్టి వజ్రోత్సవ వేడుకలను జరుపుకున్నారు. అనంతరం ఉన్నత పాఠశాలలో ఆటల పోటీలు నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు పాల్గొని ఆటలాడి సంబురాలు జరుపుకున్నారు.

## న్యాయమూర్తులు, న్యాయవాదుల ర్యాలీ

కొత్తగూడెం లీగల్, ఆగస్టు 13 - (ప్రభాతవార్త):



ర్యాలీలో పాల్గొన్న న్యాయమూర్తులు, న్యాయవాదులు

స్వాతంత్ర భారత వజ్రోత్సవ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం కోర్టు ప్రాంగణం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ఫ్రీడం ర్యాలీ నిర్వహించారు. జిల్లా జడ్జి శ్యాంశ్రీ పాల్గొని ఈ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు భానుమతి, రామారావు, కాసర్లగడ్డ దీప, ముద్దసాని నీలిమ, బార్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాద్‌రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాధాకృష్ణమూర్తి, అదనపు పీపీ లక్ష్మీ, ఏపీపీలు నాగరాజు, విశ్వశాంతి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుకాచౌదరి జన్మదిన వేడుకలు

పాల్వంచ, ఆగస్టు 13 - (ప్రభాతవార్త):


పండ్లు పంపిణీ చేస్తున్న ఎడవల్లి కృష్ణ

భారత మాజీ పార్లమెంట్ సభ్యురాలు, మాజీ కేంద్రమంత్రి గారపాటి రేణుకా చౌదరి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, జలీల్, వీరయ్య చౌదరి, పూనెం అనుదీప్, భూక్యా రాములు, సూరిబాబు, చారీ, కిషన్ నాయక్, షఫీ, చారి, రాము నాయక్, లాల్‌సింగ్, బాలు నాయక్, బాలు, రాంబాబు, ఇమ్మడి వెంకన్న, సేవాలాల్ సభ్యులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ త్రివర్ణ పతాక ర్యాలీ

చుంచుపల్లి, ఆగస్టు 13 - (ప్రభాతవార్త):



మండలంలోని బాబూక్యాంప్ పంచాయతీలో శనివారం సర్పంచ్ బాబురావు ఆధ్వర్యంలో 75 సంవత్సరాల స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివర్ణ పతాక ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎంపీపీ బాదావత్ శాంతి, జేబీఎస్ హెచ్ఎం మధురవాణిలు పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుదాకర్, వార్డు మెంబర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫ్రీడం ర్యాలీలో మండల అధికారులు

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 13 - (ప్రభాతవార్త):



కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో జరిగిన ఫ్రీడం ర్యాలీలో లక్ష్మీదేవి పల్లి మండలానికి చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో మండలం నుంచి తరలివచ్చి ఈ ర్యాలీని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో రామారావు, పంచాయతీ కార్యదర్శులు, విద్య, వైద్యం, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో వాచీలు పంపిణీ

సింగరేణి, ఆగస్టు 13 - (ప్రభాతవార్త):



మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహం సందర్భంగా 3 ఇంక్లైన్ బంగ్లోస్ ఏరియాలో శుభలేఖలు, వాచీలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో వీటిని అందించారు. బంగ్లోస్ ఏరియాలోని జీఎం సీహెచ్ నరసింహారావుకు పెళ్లి పత్రికతో పాటు ఆహ్వాన పత్రికను అందించారు. ఎస్ఎస్‌వో రమణారెడ్డి, గోపు కుమారస్వామి, నిమ్మల రాజేశ్వరరావు, చెరిపల్లి నాగరాజు, గౌస్, మహ్మద్ సత్తార్ పాషా, శనిగరపు కుమార్, నటరాజ్, శేఖర్, నర్సింగ్, బాబు, చిన్ని, నర్సి పాల్గొన్నారు.

## ఫ్రీడం ర్యాలీలో టీఆర్ఎస్ నాయకులు

చుంచుపల్లి, ఆగస్టు 13 - (ప్రభాతవార్త):


ర్యాలీ చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

75 సంవత్సరాల స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా ప్రభుత్వ పిలుపు మేరకు కొత్తగూడెంలో భారీ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో మండలానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు ఉమర్, ఆత్మకమిటీ డైరెక్టర్ నిమ్మల సాగర్, ఇళ్ల పరమేష్, రాజేంద్రప్రసాద్, వార్డు మెంబర్లు కన్ని, యాకయ్య, శివ, చెన్నకేశవులు, ఏఎన్ఎంలు, సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# సర్పంచ్ రాజీనామాను ఆమోదించిన కలెక్టర్

**- అత్యవసర సమావేశం నిర్వహించిన పాలకవర్గం**

**- రెండవ సంతకం దారునీగా వాసం మల్లేశ్వరుని ఎంపిక చేసిన పాలకవర్గం**

**- పూర్వ విద్యార్థుల కష్టానికి ఫుల్‌స్టాప్ పడిన వైనం**

*చంద్రుగొండ, ఆగస్టు 13 - ప్రభాతవార్త:*

చంద్రుగొండ పంచాయతీ సర్పంచ్ మలిపెద్ది లక్ష్మీభవాని తన సర్పంచ్ పదవికి రాజీనామా చేసి తమ రాజీనామాను ఆమోదించాల్సిందిగా అధికారులను కోరడమైంది. కొద్దిరోజులు సమయం కల్పించిన కలెక్టర్ ఆమె రాజీనామాను జిల్లా కలెక్టర్ అనుదీప్ శుక్రవారం ఆమోదించారంటూ చంద్రుగొండ పంచాయతీ పాలకవర్గం శనివారం అత్యవసర సమావేశం నిర్వహించి సర్పంచ్ రాజీనామాను కలెక్టర్ ఆమోదించినట్లు ప్రకటిస్తూ తీర్మానించుకున్నారు. రెండవ సంతకం దారునిగా 14వ వార్డు మెంబర్ వాసం మల్లేశ్వరిని పాలకవర్గం నియమించుకున్నట్లు సమాచారం. మేజర్ గ్రామ పంచాయతీలో చంద్రుగొండ గ్రామ పంచాయతీ మండలంలోని నమోదైంది. అలాంటి మేజర్



గ్రామ పంచాయతీని గ్రామ పెద్దలు మేధావులుగా పలు రాజకీయా నాయకులు మరి ముఖ్యంగా పూర్వ విద్యార్థులు అందరూ కలిసి గ్రామంలో ఎన్నికలు లేకుండా జిల్లాలోనే గ్రామాన్ని ఆదర్శంగా చూడాలని అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు పూర్వ విద్యార్థులు కొన్ని రోజులు పాటు కష్టపడి గ్రామ పెద్దలు రాజకీయ నాయకులు కుల సంఘాలతో చర్చించి ఎన్నికలు లేకుండా సర్పంచ్ ఎన్నుకొని అభివృద్ధి కమిటీతో గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు అందరి సహకారంతో ఇదే గ్రామానికి చెందిన బేతి లక్ష్మీభవాని అనే మహిళను సర్పంచిగా పార్టీల వారీగా వార్డు మెంబర్లను ఎన్నుకున్నారు. దీంతోపాటు పూర్వ విద్యార్థులతో పాటు గ్రామంలో మరికొందరితో అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసి పంచాయతీ పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి అప్పట్లో జిల్లాలోనే అతిపెద్ద గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు లేకుండా ఎన్నుకోవడంపై పలువురు గ్రామపంచాయతీపై ప్రశంసలు కురిపించారు. అంతవరకు బాగానే ఉన్నా కొంతకాలంగా గ్రామ పంచాయతీని పాలకవర్గం సజావుగా పాలన సాగించారు. కొందరు రాజకీయ నాయకులు సర్పంచ్‌ను తన ఆధీనంలో ఉంచుకునేందుకు ఎవరి ప్రయత్నం వారు చేసి మొదటగా కాంగ్రెస్ నాయకులతో కొన్నాళ్లు... అధికార పార్టీ నాయకులతో మరికొన్నాళ్లు... అందులోనే అధికార పార్టీ వర్గ విభేదాలతో మరొక నాయకుడితో మరికొంత కాలం పంచాయతీని సర్పంచ్ లక్ష్మీభవానిని వాడుతూ వచ్చారు. రానురాను ఏమైందో ఏమో తెలియదు కానీ ముందు అభివృద్ధి కమిటీని ఆమడ దూరంలో పెట్టారు. ఆఖరికి ఆమెకి అండగా ఉన్న నాయకులకు సైతం దూరంగా ఉంటూ గ్రామ పంచాయతీకి రాకుండా ఇంటికి పరిమితి అవడంతో అప్పట్లో పలువురు ప్రజలు సర్పంచ్ పంచాయతీ కార్యాలయానికి రాకుండా ఉండటంతో పలు ఇబ్బందులకు గురవడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో మొదటిసారిగా మందలించి వదిలేయడంతో సర్పంచ్ మరికొనిన నెలల నుంచి పంచాయతీ కార్యాలయానికి రావడం లేదు. ఈసారి సర్పంచ్ పదవి నుంచి తొలగిస్తారనే నెపంలో ఆమె తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు గత వారం రోజుల క్రితం లక్ష్మీభవాని సంబంధిత అధికారులకు తన రాజీనామా పత్రానిన అందజేశారు. శుక్రవారం జిల్లా కలెక్టరన అనుదీప్ ఆమె రాజీనామాను ఆమోదించినట్లు ఉత్తర్వులు జారీ చేయడంతో ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ కష్టపడ్డ గ్రామ పెద్దలు , పలు రాజకీయా నాయకులు మరి ముఖ్యంగా పూర్వ విద్యార్థుల కష్టం సర్పంచ్ రాజీనామాతో ఫుల్‌స్టాప్ అయింది. పైసా ఖర్చు లేకుండా పిలిచి మరీ సర్పంచ్ పదవిని కట్టబెడితే ఇలా రాజీనామ చేయడం ఏంటని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ఘనంగా స్వాంతంత్ర వజ్రోత్సవ వేడుకలు

**మహనీయుల త్యాగాలు వెల కట్టలేనివి**

**ప్రభుత్వ విప్ రేగా**

*పినపాక, ఆగస్టు 13, ప్రభాతవార్త:*

స్వతంత్ర దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్, జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షులు, పినపాక నియోజకవర్గ శాసన






సభ్యులు రేగా కాంతారావు హాజరై ఫ్రీడమ్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. మండల వ్యాప్తంగా ప్రతి పంచాయతీలో ఈ సందర్భంగా శనివారం ప్రజా ప్రతినిధులు ఫ్రీడమ్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం ఎక్స్ రోడ్డులో ప్రైవేటు పాఠశాలలు రాధిక కాన్సెప్ట్ స్కూల్, ఎక్సలెంట్ స్కూల్, ఐలాపురం ఆశ్రమ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థుల అతి పొడవైన జాతీయ జెండాను ర్యాలీలో ప్రదర్శించారు. అనంతరం ఎక్స్ రోడ్డులో ఏర్పాటు చేసిన వజ్రోత్సవ సభలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ భారత దేశం బ్రిటీష్ పాలనలో మగ్గిపోతున్న నేపథ్యంలో ఎంతో మంది మహనీయులు వారి ప్రాణాలను పణంగా పెట్టి స్వతంత్రం తీసుకొచ్చారని, అటువంటి మహనీయుల గొప్ప తనాన్ని నేటి తరం యువత తెలుసుకొని జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతగా వజ్రోత్సవాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన రెవెన్యూ, పోలీస్, మండల పరిషత్, పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పౌరులకు స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. 14, 15,16 వ తేదీలలో జరిగే స్వతంత్ర వజ్రోత్సవ వేడుకలలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ శ్రీనివాసరావు, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బూర రాజగోపాల్, ఎస్ఐ టీవీఆర్ టీవీఆర్ సూరి, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం, పలు రాజకీయ పార్టీల నాయకులు శివ ప్రసాద్, నిమ్మల వెంకన్న, సీతారామరాజు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువత, పలు పార్టీల కార్యకర్తలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరంగా ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే వీరయ్య

*భద్రాచలం ప్రభాతవార్త :*

75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలు కార్యక్రమంలో భాగంగా శనివారం భద్రాచలం పట్టణంలో తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య చేతుల మీదుగా భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానం నుంచి తిరంగా ర్యాలీను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సిఆర్పిఎఫ్ కమాండెంట్ ప్రశాంత్ ఆదార్, పట్టణ సీఐ నాగరాజు రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు



బుడగం శ్రీనివాస్, గ్రంధాలయ చైర్మన్ భోగల శ్రీనివాసరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతనేల సుధీర్, సరేళ్ళ వెంకటేష్, ప్రభుత్వ అధికారులు, వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌తో ప్రభుత్వ విప్ రేగా భేటీ

*కొత్తగూడెం, ఆగస్టు 13 - ప్రభాతవార్త:*



జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌తో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు భేటీ అయ్యారు. జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు, అదే విధంగా ఇతర మౌలిక వసతుల కార్యక్రమాలపై సుధీర్ఘంగా చర్చించారు.

# పార్టీ కార్యాలయం నిర్మాణ పనులను పరిశీలించిన విప్

*కొత్తగూడెం, ఆగస్టు 13 - ప్రభాతవార్త:*



జిల్లాకేంద్రంలోని రైటర్‌బస్తీ ఎల్ఐసీ కార్యాలయం పక్కన నూతనంగా నిర్మిస్తున్న టీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు శనివారం సాయంత్రం పరిశీలించారు. దేశంలోనే అత్యంత బలమైన పార్టీ టీఆర్ఎస్ అని, రాష్ట్ర ప్రజలు పార్టీని గుండెల్లో పెట్టుకొని రెండుసార్లు అధికారం కట్టబెట్టారని అన్నారు. తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదిగిన టీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పార్టీ కార్యాలయాలను నిర్మించిందన్నారు. సీఎం కేసీఆర్ త్వరలోనే పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని చెప్పారు.

# మండలంలో ఫ్రీడం ర్యాలీ

*పాల్వంచ రూరల్, ఆగస్టు 13 - ప్రభాతవార్త:*




పాల్వంచ మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఫ్రీడం ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపీవో, సీడపీవో, ఏపీఎం, ఏపీవో, మండల స్థాయి అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రామాలయంలోని వైదిక కమిటీ ఆధ్వర్యంలో తిరంగ ర్యాలీ

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో గల వైదిక కమిటీ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో ఆలయ ప్రదక్షణ, గిరిప్రదక్షిణ, తాతగుడి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా భారత్ మాతాకు జై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించారు.






## అమృత మహోత్సవంలో పాస్టర్లు

రఘునాథపాలెం, ఆగస్టు 13 - ప్రభాతవార్త:



ఎస్‌ఎస్‌బీఎం మహాసేన ఆధ్వర్యంలో 75వ స్వాతంత్ర అమృత మహోత్సవంలో భాగంగా జెడ్పీ సెంటర్‌లో జెండా పండుగను నిర్వహించారు. ఎస్‌ఎస్‌బీఎం మహాసేన ఖమ్మం జిల్లా పాస్టర్ వింగ్ అధ్యక్షుడు మందా సంజీవరావు భారీ ప్రదర్శన చేసి అమరవీరులను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయినా కానీ అణగారిన కులాలు, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలు, ఆర్థికంగా రాజకీయంగా నోచుకోలేకపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ బిషప్ నేలాల బాలస్వామి, వైరా అధ్యక్షుడు ఎస్‌ఎస్‌బీఎం మహాసేన ఎల్. జీవరత్నం, టైటాన్స్ నాయక్, దైవజనులు ఏలేషా, టౌన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన వజ్రోత్సవ సంబురాలు

**- ఖమ్మం నగరంలో పది వేల మందితో ఫ్రీడం ర్యాలీ**

ఖమ్మం, ఆగస్టు 13 - ప్రభాతవార్త:

స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం వేడుకలను పురస్కరించుకొని శనివారం ఖమ్మం నగరం జెడ్పీ సెంటర్ నుంచి పది వేల మందితో రెండు కిలోమీటర్ల పొడవునా జాతీయ జెండాతో ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ నెల 8వ తేదీ నుంచి రెండు వారాలపాటు ఘనంగా వేడుకలు నిర్వహించుకుంటున్నామని, ఉత్సవాలు అద్భుతంగా నిర్వహిస్తూ, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉందన్నారు. ప్రజల ఆకాంక్షల కోసం




పోరాడి అమరులైన వారి త్యాగాలను స్మరించుకోవాలన్నారు. పోలీస్ బ్యాండ్, లంబాడీ నృత్యాలు, కోలాటం, డప్పు కళాకారులతో ప్రదర్శన ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ పునుకొల్లు నీరజ, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, మధుసూధన్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అనాథ శరణాలయంలో రేణుకా చౌదరి జన్మదిన వేడుకలు

రఘునాథపాలెం, ఆగస్టు 13 - ప్రభాతవార్త:

మాజీ కేంద్ర మంత్రి, ఖమ్మం జిల్లా ఆడబిడ్డ రేణుకా చౌదరి జన్మదిన వేడుకలను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్ ఆధ్వర్యంలో మథర్ థెరిస్సా ఆశ్రయంలో నిర్వహించారు. దివ్యాంగులకు, అనాథలకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంచుకొండ సర్పంచ్ వాంకుడోత్ విజయ, దీపక్ నాయక్, దుంపటి నగేష్, మాదంశెట్టి హన్మంతరావు, ఎస్టీసెల్ అధ్యక్షుడు ధరావత్ సుధాకర్, మాలోత్ రాము నాయక్, అరివికట్ల ప్రేంకుమార్, చల్లగుళ్ల శ్రీనివాస్, బుచ్చిబాబు, శ్రీవిద్య, తేజావత్ మోతీలాల్, యువజన ఉపాధ్యక్షుడు కోటేష్ నాయక్, ఇస్మాయిల్, భూక్యా సీతారాం నాయక్, ఐఎన్‌టీయూసీ నుంచి ఆర్యంపల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## యూనిసెఫ్ ఆధ్వర్యంలో బాలసభ

అశ్వాపురం,ఆగస్టు13,ప్రభాతవార్త.




యూనిసెఫ్ ప్రాజెక్టు కార్యక్రమంలో బాగంగా శనివారం అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంఛ బానోత్ శారద అధ్యక్షతన 8నుండి18సంవత్సరాలలోపు పిల్లలతో బాలసభ నిర్వహించారు.బాలసభలో పిల్లలు సర్పంచ్,ఉపసర్పంచ్,సెక్రటరీ,వార్డుసభ్యులు,అధికారుల పాత్రలతో నటించి అందరిని మెప్పించారు.పాఠశాల,గ్రామపంచాయితీకి సంబంధించిన పలు సమస్యల పరిష్కారానికి తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత,ఉపసర్పంచ్ భూక్యా చందూలాల్, మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు ఎస్‌కె ఖదీర్,వార్డుసభ్యులు రాధిక, అనిల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ధనలక్ష్మి,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్,ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్స్ లెనిన్,ం ౕమేష్, అంగన్‌వాడీ టీచర్లు,పంచాయితీ కార్యదర్శి సగ్గుర్తి కృష్ణచైతన్య తదితరులు పాల్గొన్నారు.

**సమరయోధునికి స్థితప్రజ్ఞుడికి**

# ఇంకెన్నాళ్ళీ 'వస్త్ర'బంధనం



**- పుష్కర కాలంగా పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు, రాజకీయనాయకులు**

**- జాతినేతలకు ఇది గౌరవమా? అవమానమా?**

**-దేశవజ్రోత్సవాల వేళయినా గౌరవం దక్కేనా...**

**-తక్షణమే ఆవిష్కరించి గౌరవించాలంటున్న ప్రజలు**

ఒకరు దేశానికి ప్రధానికిగా ఈదేశభవిష్యత్‌కు సంస్కరణలతో బాటలు వేసిన మహానాయకుడు పివి నర్సింహారావు...మరొకరు ఈదేశానికే స్వాతంత్ర్యపు ఫలాలు దక్కాలని అటు బ్రిటీష్‌వారికి, అటుతరువాత నైజాంకు వ్యతిరేకంగా పోరుసల్పిన ధీశాలి బొమ్మకంటి సత్యనారాయణ... వీరికి సముచిత గౌరవం, భావిభారతావనికి వీరి సేవలను స్మరించుకోవాలన్న తలంపుతో పుష్కరకాలం క్రితం పట్టణంలో వీరి విగ్రహాలను ఏర్పాటుచేసారు...అనివార్యకారణాలతో పాటు మారిన రాజకీయ పరిస్థితులు ఈవిగ్రహాల ఆవిష్కరణకు అవకాశం లేకుండా చేసాయి. దేశం యావత్తూ పివి శతజయంతిని జరుపుకున్న సమయంలో స్వయాన జిల్లా కలెక్టర్‌కు విన్నవించినా స్పందన కనిపించలేదు. ప్రస్తుతం దేశ స్వాతంత్ర్య వజ్రోత్సవాలు జరుపుకుంటూ జాతిగౌరవాన్ని దేశభక్తిని చాటాలంటూ రోజువారి కార్యక్రమాలు చేస్తున్న క్రమంలో స్వాంతంత్ర్య ఉద్యమంలో, నిజాం వ్యతిరేకపోరులో కీలకభూమిక పోషించిన మధిర కేంద్రంలో ఈమహానేతలను కనీసం అధికారులు కన్నెత్తి చూడకపోవడం, రాజకీయనాయకులు అవేంటో విగ్రహాలు అన్నరీతిలో వ్యవహరించడం ఒకింత ఆవేదనకు, సగటు భారతీయులుగా సిగ్గుపడాల్సిన స్థితి.

**మధిర,ఆగస్టు13 ప్రభాతవార్త**

దేశానికి సేవచేసిన మహానుభావులను ప్రజానేతలను భావితరాలకు స్ఫూర్తిగా గుర్తుండిపోయేలా గ్రామాల నడిబొడ్డున, ప్రధాన మార్గాల సముదాయాల ప్రాంతాలలో ఏర్పాటుచేయడం పరిపాటి.ఇలాంటి కార్యక్రమాలకు రూపకల్పన చేయడమే ఓ ప్రహసనం.అలాంటి మహానుభావుల విగ్రహాలను ఆవిష్కరించుకుని ప్రతిఏడాది వారిని స్మరించుకుంటూ జయంతి,వర్ధంతిలను చేయడం దేశ ఔన్నత్యపు సహజసాంప్రదాయం. వెనుకబడిన దేశంగా ప్రపంచదేశాలు చిన్నచూపు చూస్తున్న తరుణంలో దేశానికి ప్రధానిగా బాధ్యతలు చేపట్టి ఆర్థిక సంస్కరణల పితామహునిగా రాజనీతిజ్ఞుడిగా స్థితప్రజ్ఞుడిగా పేరొందిన మాజీ ప్రధాని పివినర్సింహారావు పేరు దేశచరిత్రలో అజరామరం. ఆయన మచ్చలేని ప్రజానాయకుడిగా దేశప్రజలకే కాదు యావత్‌ప్రపంచానికి గుర్తొచ్చే బహుబాషాకోవిదుడు. ఆయనతో పాటు మధిర ప్రాంతానికి చెందిన సమరయోధుడు, నైజాంను ఎదురొడ్డి నిలిచి రజాకార్ల ఆగడాలను తిప్పికొట్టిన మహానాయకుడు బొమ్మకంటి సత్యనారాయణల ఇలాంటి నేతలను స్ఫూర్తిగా భావితరాలకు గుర్తుండిపోయేలా చేయాలన్న తలంపుతో వారి నిలువెత్తు చిత్తరువు(విగ్రహా)లను పట్టణంలో 2008లో నాటి కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మేకలలక్ష్మి, సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు పోలూరిపురుషోత్తం ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసారు. మధిరలో ప్రస్తుత ఆర్వోబితో పాటు పలు అభివృద్ది కార్య క్రమాలను ప్రారంభించేందుకు మధిరకు రానున్న నాటి ఉమ్మడిరాష్ట్ర సిఎం డా.వైఎస్‌రాజశేఖర్‌రెడ్డిని కోరడం. అనివార్యపరిస్థితుల నేపథ్యంలో వైఎస్ ఈవిగ్రహాల ఆవిష్కరణలో పాల్గొనకపోవడంతో నాడు వేసిన వస్త్రపుముసుగు పుష్కరకాలమైనా నేటికీ తొలగించకపోవడం గమనార్హం. మారిన రాజకీయపరిస్థితులు ప్రభుత్వాల ఏర్పాటు తదితర అంశాల నేపథ్యంలో విగ్రహాల్ని ఏర్పాటుచేసినవారు ఆవిష్కరణకు ముందుకురాకపోవడం కొనసాగుతోంది. అయితే దేశాధినేతలు, ప్రధానులు, మహానుభావులు,చరిత్రపురుషుల వంటి వారి విగ్రహాల ఏర్పాటుకు సంబందించి వాటి పర్యవేక్షణకు సంబందించి ఉన్న నిబంధనల మేరకు వాటిని(వారిని) గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వం యంత్రాంగంపై ఉంటుందనేది సుస్పష్టం. ఈక్రమంలోనే పివి నర్సింహారావు, బొమ్మకంటి సత్యనారాయణ, సర్ధార్‌జమలాపురం కేశవరావు లాంటి మహానేతలను ఒక జాతీయ రాజకీయపార్టీకి చెందిన వారిగా పరిగణించకుండా తెలంగాణప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దేశస్వాతంత్ర్య వ జ్రోత్సవాలకు విలువను కల్పించి ఇప్పటికైనా ఆమహానేతలకు గౌరవాన్ని కల్పించేలా విగ్రహల ఆవిష్కరణకు అధికారికంగా చర్యలు చేపట్టాలని స్వాతంత్ర్య సమరయోధులు, మేధావులు, రాజకీయనాయకులు,ప్రజలు జిల్లా కలెక్టర్‌ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.






## నేడు ప్రత్యేక సాంస్కృతిక, జానపద కార్యక్రమాలు

**-మణుగూరు తహశీల్దార్ కె.నాగరాజు, సిఐ ముత్యం రమేష్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు13:*



భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఈ నెల 14న పినపాక నియోజకవర్గ కేంద్రం మణుగూరులోని హనుమాన్ ఫంక్షన్‌హాలు నందు ఉదయం 10గంటలకు సాంస్కృతిక సారధి కళాకారులచే ప్రత్యేక సాంస్కృతిక, జానపద కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మణుగూరు తహశీల్దార్ కె.నాగరాజు, సీఐ ముత్యం రమేష్‌లు తెలిపారు. శనివారం మణుగూరు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అన్నివర్గాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్స వేడుకలతో పాటు 16న సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ఎక్కడివారు అక్కడే ఏకకాలంలో ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో చేయాలన్నారు. 17న రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని, స్వచ్ఛందంగా ప్రభుత్వ ఉద్యోగులు, యువత పాల్గొని విజయవంతం చేయాలన్నారు. 18న ఫ్రీడమ్‌కప్ పేరుతో క్రీడాపోటీలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. 19న ఆస్పత్రులు, వృద్ధాశ్రమాలు, అనాధశరణాలయాల్లో పండ్లు, మిఠాయిల పంపిణీ, 20న ముగ్గుల పోటీలు, 21న పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులతో ప్రత్యేక మాక్ అసెంబ్లీ సమావేశాలు, 22న ముగింపు వేడుకలలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మాధవి, ఎంపీవో వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో నూతన క్వార్టర్ల నిర్మాణం చేపట్టాలి

**-సింగరేణి సంస్థ డైరెక్టర్(ఆపరేషన్స్)కు టీబీజీకేఎస్ నాయకులు వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు13:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో నూతన క్వార్టర్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని కోరుతూ సంస్థ డైరెక్టర్(ఆపరేషన్స్) ఎస్.చంద్రశేఖర్‌కు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు. కొండాపురం భూగర్భగని నందు బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను చేపట్టాలని, ఉత్పత్తి లక్ష్యాలు అధిగమించినందుకు ప్రతిఒక్కరికి ప్రోత్సాహక బహుమతితో పాటు స్వీట్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని, ఏరియా ఆస్పత్రిలో అధునాతన ఎక్స్‌రే మిషన్ ఏర్పాటు చేయాలని, ఎన్-1 విధానాన్ని ఎత్తివేయాలని తదితర సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేయగా డైరెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు టీబీజీకేస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు తెలిపారు. కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవూఫ్, బ్రాంచి నాయకులు కోటా శ్రీనివాసరావు, డి.వీరభద్రయ్య, వర్మ, బానోత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ఎనలేని కృషి

**- ఓబీకాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రభుత్వవిప్ రేగా**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు13:*



తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి ఎనలేనికృషి చేస్తుందని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు పట్టణంలో ఓబీకాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్మికులంతా ఐకమత్యంగా ఉంటూ ఏసమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు కోట శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, కార్యదర్శి బొలిశెట్టి నవీన్, ఓబీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బాపనపల్లి మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ తురక రామకోటి, సెక్రటరీ కర్రి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు మాదేవి అశోక్, ట్రెజరర్ గడదేశి మధుబాబు, మండల, పట్టణ మహిళా అధ్యక్షులు రమాదేవి, తుంగల చంద్రకళ, రమ, సుజాత పాల్గొన్నారు.

# దళితుల జీవితాల్లో వెలుగునింపేందుకే దళిత బంధు: ప్రభుత్వ విప్‌రేగా

*కరకగూడెం,ప్రభాతవార్త:*



దళితుల జీవితాల్లో వెలుగు నింపి భావితరాలకు బంగారు బాట వేయాలనే సంకల్పంతోనే సీఎం కేసీఆర్ దళితబంధు పథకం అమలు చేస్తున్నారని ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు అన్నారు.శనివారం కరకగూడెం మండలం సమత్ భట్టుపల్లిలో ధళిత బందు లబ్దిదారులకు డీజే(సౌండ్ సిస్టం) పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శతాబ్దాలుగా సామాజిక వివక్షకు అణచివేతకు గురవుతోన్న దళితుల ఉద్ధరణకోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకమే దళిత బంధు.సీఎం కేసీఆర్ పేదల సంక్షేమం కోసం ఏన్నో పథకాలు అమలు చేస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.దళితబంధు పథకం ద్వారా ఒక్క రూపాయి కూడా బ్యాంకు లింకేజీ లేకుండా 10లక్షల రూపాయలను నేరుగా వారి అకౌంట్లలో జమ చేస్తున్నారు.దళితులు వారు కోరుకున్న రంగాల్లో ఎదిగేందుకు మంచి యూనిట్లను ఎంచుకొని ఆర్థిక సాధికారత సాధించాలన్నారు.దళితులు దళిత బందును సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం



*అశ్వాపురం,ఆగస్టు13,ప్రభాతవార్త:*

భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాలమేరకు శనివారం అశ్వాపురం సీఐ చెన్నూరి శ్రీనివాస్ ఆధ్వర్య ంలో నిర్వహించిన ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం విజయవంతమైంది.ప్రజాప్రతినిధులు,ప్రజలు,అధికారులు, యువకులు,విద్యార్థులు జాతీయ జెండాలతో గౌతమీనగర్ కాలనీ గేటువద్ద నుండి దోసపాటి రంగారావు-భారతి కళ్యాణమండపం వరకు దేశభక్తిని చాటే పాటలతో,భారత్ మాతాకీ జై,అమరుల త్యాగాలు మరువలేనివంటూ, నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పుణ్యభూమి నా దేశం నమో నమామి అనే దేశభక్తి పాటకు తహశీల్దార్ వి సురేష్‌కుమార్‌తో పాటు పురప్రముఖులు వేసిన డ్యాన్స్ అందరిని ఆకట్టుకుంది.ర్యాలీ అనంతరం సీఐ మాట్లాడుతూ అమరుల త్యాగాల ఫలితమే నేడు మనందరం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని,ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత, జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ,అశ్వాపురం సర్పంచ్ బానోత్ శారద,ఉపసర్పంచ్ భూక్యా చందులాల్, ఎంపీటీసీలు కందుల దుర్గాభవాని,తుళ్ళూరి గంగాభవాని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ సత్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో భారీఎత్తున వజ్రోత్సవాలు

**- సింగరేణి సంస్థ డైరెక్టర్(ఆపరేషన్స్) ఎస్.చంద్రశేఖర్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు13:*



భారతస్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను సింగరేణి సంస్థలో భారీఎత్తున నిర్వహించుకోవడం ఎంతో గర్వకారణమని ఎందరో దేశభక్తుల త్యాగాలఫలాన్ని ఇప్పుడు అనుభవిస్తున్నామని సింగరేణి సంస్థ డైరెక్టర్(ఆపరేషన్స్) ఎస్.చంద్రశేఖర్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా పీకేఓసీ-4 వ్యూపాయింట్ నందు భారీ జాతీయపతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఏరియా అధికారులతో కలిసి పీకేఓసీతోపాటు ఆయా గనులను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వ బొగ్గు మంత్రిత్వశాఖ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఇతర సంస్థలకంటే సింగరేణిలో పెద్దఎత్తున నిర్వహించడం జరుగుతుందన్నారు. మణుగూరు ఏరియాలో ప్రతిష్టాత్మకంగా వజ్రోత్సవ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. ఏరియా అంతటా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని కన్నులపండుగగా నిర్వహించడమే కాకుండా పీకేఓసీలో పనిచేసే ఉద్యోగులు, అధికారులు స్ఫూర్తి కల్పించేలా భారీ త్రివర్ణ పతాకాన్ని ఏర్పాటుచేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా జీఎం జక్కం రమేష్, ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎంలు జి.నాగేశ్వరరావు, ఫిజిరాల్డ్, డి.వెంకటేశ్వర్లు, మణుగూరు, పీకేఓసీల పీవోలు లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసాచారి, ఓసీ-4 మేనేజర్ శ్రీనివాస్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, వీరభద్రుడు, రవీందర్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, అబ్దుల్ రవూఫ్, కోట శ్రీనివాసరావు, వీరభద్రయ్య, ఆయా గనులు, డిపార్ట్‌మెంట్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందులో స్వాతంత్ర్య వజ్రోత్సవ ఫ్రీడం ర్యాలీ





**ఇల్లెందు, ప్రభాతవార్త :**
స్వాతంత్ర్య వజ్రోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఇల్లెందు పట్టణంలో భారీగా ఫ్రీడం ర్యాలీని నిర్వహించారు. ర్యాలీని ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 75 ఏళ్ల వసంతాలు పూర్తి అవుతున్న సందర్భంగా జాతీయ సమైక్యతను చాటుతూ సాగిన ఫ్రీడం ర్యాలీ విదేశీ బానిస సంకెళ్లు తెంచుకొని యావత్ భారతావణి స్వేచ్ఛ వాయువులు లభించాయన్నారు. 75 ఏళ్లు గడుస్తున్న శుభ సమయంలో తెలంగాణ రాష్ట్రంలో ఘనంగా 15 రోజుల పాటు సంబరాలు నిర్వహిస్తూ దేశ భక్తి పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారని తెలిపారు. అందులో భాగంగానే నేడు నిర్వహించిన స్వతంత్ర భారత వజ్రోత్సవాల ఫ్రీడం ర్యాలీకి విశేష స్పందన లభించిందన్నారు. ర్యాలీలో పొడవైన భారీ జాతీయ పతాకాన్ని చేత పట్టిన విద్యార్థులతో యువకులు, నాయకులు, అధికారులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, డీఎస్పి రమణమూర్తి, తహసిల్దార్ కృష్ణవేణి, మున్సిపల్ కమీషనర్ అంకు షావలి, సీఐ బానోత్ రాజు, సీడీపీవో, కౌన్సిలర్లు, వార రవి, కటకం పద్మావతి, కొక్కు నాగేశ్వరరావు, ఎలమందల వీణ, కంటకంచి పద్మ, గిన్నారపు రజిత, వాంకుడోత్ తార, పోలీస్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, మెప్మా సిబ్బంది, రేషన్ డీలరు, ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ గీతాన్ని ఆలపించారు.

# సింగరేణిలో హర్ ఘర్ తిరంగ ర్యాలీ నిర్వహణ



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సింగరేణి యాజమాన్యం హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. అందులో భాగంగా సింగరేణి సంస్థ ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులతో జేకే కాలనీలో ఏరియా జీఎం ఎం.షాలేమురాజు ఆధ్వర్యంలో ఎస్వోటూజీఎం బండి వెంకటయ్య పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలో కాలనీల మీదుగా ప్రధాన రహదారిలో మానవహారంగా ఏర్పడి సింగరేణి పాఠశాలకు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్వోటూ జీఎం మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన అమరవీరులను స్మరిస్తూ భారత వజ్రోత్సవాలను నిర్వహిస్తోందని, హర్ ఘర్ తిరంగా పేరిట ప్రతి ఇంటిపై ఉద్యోగులు జాతీయ జెండాను ఎగుర వేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సీహెచ్‌పి ఎస్ఈ (ఇఅండ్ఎం) క్రిస్టఫర్, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీహరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిప్పర్తి వెంకటేశ్వర్లు, సంగాల సుధాకర్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు ఎస్.రంగనాథ్, సేవా సభ్యులు, సేవా సమితి శిక్షకులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 100 మీటర్ల జాతీయ జెండాతో 'మాస్టర్‌మైండ్స్' ర్యాలీ



**ఇల్లెందు టౌన్,ప్రభాతవార్త:**
భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా పట్టణంలోని మాస్టర్‌మైండ్స్ పాఠశాల విద్యార్థులు 100 మీటర్ల జాతీయ జెండాతో భారీ ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సర్వేశ్వర్‌రావు, విద్యార్థులు, ఉపాధ్యాయులందరూ కలిసి పట్టణంలోని కరెంట్ ఆఫీస్ నుంచి పాతబస్టాండ్ వరకు 100 మీటర్ల జాతీయ జెండాతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలో జాతీయ జెండాతోపాటుగా విద్యార్థులు భరతమాత, అల్లూరి సీతారామరాజు, స్వామి వివేకానంద వేశధారణలతో ఎంతగానో ఆకట్టుకున్నారు. పట్టణంలోని కరెంట్ ఆఫీస్ నుంచి స్థానిక పాతబస్టాండ్ వరకు విద్యార్థులు 100 మీటర్ల జాతీయ జెండాతో ఎంతో ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీలో పాల్గొంటూనే జాతీయ నాయకులను స్మరించుకోవడంతో పాటు భారత దేశ ఔన్నత్యాన్ని చాటుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ జక్కుల సర్వేశ్వర్‌రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశ భక్తిని పెంపొందించేలా తమ పాఠశాలలో అన్ని కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక, ఆటల పోటీలతో పాటు ఇటువంటి సందర్భంగా దేశ భక్తిని చాటిచెప్పే విధంగా కార్యక్రమాలను రూపొందిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ దేశ భక్తిని కలిగిఉండాలని ముఖ్యంగా విద్యార్థుల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు తమ పాఠశాల ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శోభారాణి, పుట్టా విజయ్, నర్సింహారావు, లీలా నాగమణి, ఉమారాణి, సుష్మిత, స్రవంతి, శ్వేత, సుధా, స్వరూపారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# కక్షిదారులు పంతాలు, పట్టింపులు విడనాడాలి

**- న్యాయమూర్తి మీసాల వెంకటేశ్వర్లు**

**- లోక్ అదాలత్‌లో 204 కేసుల పరిష్కారం**

**- రూ.71,72,300 జరిమానా వసూలు**



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
కక్షిదారులు పంతాలు, పట్టింపులు వీడి శాంతియుతమైన జీవితాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఇల్లెందు జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్ మీసాల వెంకటేశ్వర్లు అన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 2 కోర్టుల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడారు. కక్షిదారులు పంతాలు, పట్టింపులు వీడి తమతమ కేసులను రాజీ చేసుకుంటే ఇరువర్గాలకు సమాన న్యాయం, సత్వర న్యాయం లభిస్తుందన్నారు. లోక్ అదాలత్ తీర్పు సుప్రీంకోర్టు తీర్పు పలతో సమానమని, దీనికి ఎలాంటి అప్పీలుండదన్నారు. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 44 క్రిమినల్ కేసులు, 43 ప్రీలిటిగేషన్ కేసులు, 8 ఎక్సైజ్ కేసులు పరిష్కారం కాగా, 200 కేసులలో రూ.71,72,300 జరిమానా వసూలు అయ్యాయి. అధనపు జడ్జి కోర్టులో 14 క్రిమినల్ కేసులు, ద్వితీయ శ్రేణి కోర్టులో 94 క్రిమినల్ కేసులు పరిష్కారం అయ్యాయి. కార్యక్రమాల్లో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మీసాల వెంకటేశ్వర్లు, అడిషనల్ కోర్టు మెజిస్ట్రేట్ జె.ముఖేష్, ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి టాకూర్ ఇందిర, బార్ కౌన్సిల్ అధ్యక్షుడు టి.మహేశ్వర్‌రావు, లోక్ అదాలత్ సభ్యులు దంతాల ఆనంద్, ఖాసీం, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు, పాల్గొన్నారు.




## ఉత్సాహంగా వజ్రోత్సవ ఫ్రీడం వేడుకల ర్యాలీ



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం పోలీస్ స్టేషన్ నుండి బోడ్ ఎక్స్‌రోడ్ సెంటర్ వరకు ఉత్సాహంగా వజ్రోత్సవ ఫ్రీడం వేడుకల ర్యాలీ నిర్వహించారు. ఈ ఫ్రీడం వజ్రోత్సవ ర్యాలీను తహాశీల్దార్ కె.వి శ్రీనివాసరావు,టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంతోటి వెంకటేశ్వరావు, యంపీడీవో బాలరాజులు ప్రారంభించి మాట్లాడారు.రాబోవు తరాల గురించి భారత జాతి ఖ్యాతిని స్వాతంత్ర పోరాటం ఫలితాలను ప్రాముఖ్యతను తెలియజేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు దీనిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ ర్యాలీలో రెవెన్యూ, మండల పరిషత్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఉద్యోగస్తులు, గ్రామపంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు , విద్యార్ధిని విద్యార్థులు, యువకులు, గ్రామస్తులు నాయకులు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఇల్లెందు ఏరియా ఉత్తమ ఉద్యోగులను ప్రకటించిన యాజమాన్యం

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే కాలనీ సీఈఆర్ క్లబ్‌లో సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు నిర్వహించనున్నట్లు ఏరియా జీఎం ఎం.షాలేమురాజు తెలిపారు. ఈ సందర్భంగా ఇల్లెందు ఏరియాలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన ఉద్యోగుల వివరాలను ఆయన ప్రకటిపంచారు. ఎంపికైన వారిని









జీఎంతో పాటు ఇతర అధికారులు అభినందించారు. జేకే-5 ఓసీ ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగి ఉత్తమ ఉద్యోగిగా ఎంపికవ్వగా, ఆయనకు కొత్తగూడెంలో జరిగే వేడుకల్లో సీఎండి ఎన్.శ్రీధర్ చేతుల మీదుగా సన్మానం జరుగుతుందని వివరించారు.





ఉత్తమ ఉద్యోగులుగా జేకే-5 ఓసీ ఈపీ ఆపరేటర్ ఆవుల శ్రీనివాస్, జేకే-5 ఓసీ ఈపీ ఆపరేటర్ నిమ్మల సత్యనారాయణ, కోయగూడెం ఉపరితలగని-2 ఎలక్ట్రీషియన్ టీవీఆర్ నరసింహసూరి, కోయగూడెం ఉపరితలగని-2 జనరల్ మజ్దూర్ లకావత్ మోహన్, సీహెచ్‌పీలో పనిచేసే అసిస్టెంట్ టెక్నికల్ ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డిలు ఎన్నికయ్యారని తెలిపారు. ఉత్తమ ఉద్యోగులను ఇల్లెందు ఏరియా జేకే కాలనీలోని సీఈఆర్ క్లబ్‌లో జరిగే వేడుకల్లో జీఎం ఎం.షాలేమురాజు చేతుల మీదుగా సన్మానం ఉంటుందని, ఉద్యోగులు అందరూ వారి కుటుంబ సభ్యులతో హాజరు కావాలని కోరారు.

## గురుకుల కళాశాల విద్యార్థినికి 8550 ర్యాంకు



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఇల్లెందులోని సుదిమళ్ల గిరిజన గురుకుల కళాశాల విద్యార్థిని చింత శ్రేయకు ఎంసెట్ అగ్రికల్చర్, మెడికల్ విభాగంలో 8550 ర్యాంకు లభించింది. ఆళ్లపల్లి గ్రామానికి చెందిన చింత శ్రేయ ఎంసెట్ అగ్రికల్చర్, మెడికల్ విభాగంలో ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో 8550 ర్యాంకు వచ్చింది. శ్రేయ మంచి ర్యాంకు రావడం పట్ల కళాశాల ప్రధానాచార్యులు బి.అరుణకుమారి, ఎస్‌కె షాజహాన్, అభినందించారు.

# సన్నగిల్లుతున్న పామాయిల్ రైతుల ఆశలు!!

### టన్ను ధర తగ్గడంతో ఆందోళన
### ˜నిరాశలో పామాయిల్ రైతులు

*దమ్మపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త:*
రైతుల పాలిట పామాయిల్ కల్పవృక్షంగా మారుతుందని రైతులు పెట్టుకున్న ఆశలు ఆవిరే అన్నట్లుగా ఉంది ప్రస్తుతం పడిపోతున్న టన్ను పామాయిల్ గ్రాఫ్ ధర. దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో అధిక సంఖ్యలో రైతులు పామాయిల్ సాగు చేస్తున్నారు. ఉన్న పంటలను తీసేసి పొలాలకు ఫెన్సింగ్‌లు వేసుకొని రైతులు పామాయిల్ సాగు చేస్తున్నారు. మరికొంత మంది రైతులు కవులుకు భూములు తీసుకొని వారే మొక్కలు వేసుకొని ఆరు, ఏడేళ్ళ పాటు కౌలు నిమిత్తం తీసుకుంటున్నారంటే ఈ ప్రాంతంలో పామాయిల్‌కు ఉన్న డిమాండ్ అంతా ఇంతా కాదు. దీనికి ప్రధాన కారణంగా అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో రెండు పామాయిల్ ఫ్యాక్టరీలు ఉండటంతో పాటు టన్ను పామాయిల్ ధర రూ.20వేలు దాటి ఉండటమే. దీంతో వందలాది ఎకరాల్లో రైతులు పామాయిల్‌పై దృష్టి సారించారు. అంతే కాకుండా ప్రభుత్వం కూడా ప్రత్యేక ప్రోత్సాహకాలు, సబ్సిడీ అందిస్తూ పామాయిల్ సాగును ప్రోత్సహిస్తుంది. దీంతో పాటు రాష్ట్ర



వ్యాప్తంగా పామాయిల్ సాగు విస్తరించేందుకు కార్యాచరణ చూపొందించి దానికి అనుగుణంగా కార్యాచరణ రూపొందించి చర్యలు చేపడుతుంది. ఇంత వరకూ బాగానే ఉన్నప్పటికి గత మూడు నెలలుగా టన్ను పామాయిల్ ధర భారీ స్థాయిలో పడిపోవడంతో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. స్వంతంగా పామాయిల్ సాగు చేయడంతో పాటు ఎకరానికి కౌలు ఏడాదికి దాదాపు రూ.1లక్షకు పైగా నగదు పెట్టి తీసుకున్న వారు కూడా ఉన్నారు. ఇప్పుడు వీరంతా తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఆగస్టులో టన్ను పామాయిల్ ధర అమాంతం తగ్గడంతో పామాయిల్ రైతులు నిరాశకు గురౌతున్నారు. ఆగస్టు నెలకు గాను ఆయిల్‌ఫెడ్ అధికారులు టన్ను పామాయిల్ ధర రూ.16,814లుగా ప్రకటించారు. జూన్ నెలను పోల్చుకుంటే రూ.6653ల మేర ధర తగ్గింది. జూన్ నెలకు గాను రూ.23,467లు, జూలై నెలకు గాను రూ.20,267లు ఉండగా వరుసగా రెండు నెలల కాలంలో దాదాపు రూ.3వేలకు పై చిలుకు తగ్గుతూ రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అశ్వారావుపేట, దమ్మపేట మండలాల రైతులు ఎక్కువశాతం పామాయిల్ సాగు చేస్తుండగా టన్ను ధర రూ.20వేలకు పైబడి ఉండటంతో ఎంతో ఆశాజనకంగా సాగు చేస్తున్నారు. కాగా ఆమాంతం రెండు నెలల వ్యవదిలో భారీగా ధర తగ్గడంతో నిరాశకు గురౌతున్నారు. దీంతో కొత్తగా పామాయిల్ సాగు చేసే రైతులు కూడా ఆలోచించే పరిస్థితి ఏర్పడింది. తాము పామాయిల్ సాగు చేయాలా వద్ద అని అంతర్మధనంలో పడ్డారు. ఇప్పటికే టన్ను పామాయిల్ ధర పెరిగిన నేపధ్యంలో వాటికి కోతకు, ఇతర రవాణా, కూలీలకు సంబంధించి ధరలు భారీగా పెరిగి ఉన్నాయి. ప్రస్తుతం టన్ను ధర రూ.16వేల చిల్లర ఉండటం కొంతమంది ఇంకా తగ్గవచ్చని చెప్పడంతో రైతులు మరింత ఆందోళన చెందుతున్నారు. ఆయిల్‌ఫెడ్, ప్రభుత్వ యంత్రాంగం పామాయిల్ టన్ను ధర స్థిరీకరణపై దృష్టి సారించి రైతులు నష్టపోకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు రైతులు కోరుతున్నారు.

## పేటలో జాతీయ జెండాల రెపరెపలు-375అడుగుల జెండాతో ప్రదర్శన







*అశ్వారావుపేట అర్బన్, ప్రభాతవార్త:*
75వ స్వతంత్ర్య భారత సప్తాహ వేడుకలలో భాగంగా మండల కేంద్రం అశ్వారావుపేటలో జాతీయ జెండాలు రెపరెపలాడాయి. పట్టణంలో ఎటుచూసిన జాతీయ జెండాలు చేతబూని దర్శనమివ్వడం కనిపించింది. పలు శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో 375 అడుగుల జాతీయ జెండాతో పట్టణ పురవీధుల్లో విద్యార్థులతో కలిసి భారీ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. వందేమాతరం నినాదాలతో పట్టణం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, తహశీల్దార్ చల్లా ప్రసాద్, ఎంపిడిఓ విద్యాధర్‌రావు, నాయకులు జూపల్లి రమేష్, సత్యవరపు సంపూర్ణ, మోహన్‌రెడ్డి, సిఐ బాలకృష్ణ, ఎస్ఐ అరుణ గురుకుల విద్యార్థులు, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

### దమ్మపేటలో వజ్రోత్సవ వేడుకలు

*దమ్మపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త:*
మండల కేంద్రం దమ్మపేటతో పాటు దమ్మపేట మండల వ్యాప్తంగా 75వ స్వతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ నేపధ్యంలో మండల కేంద్రం దమ్మపేటలో స్వాతంత్ర్య వచ్చి 75ఏళ్ళు అయిన సందర్భంగా ఆ అంకె ఆకారంతో విద్యార్థులను కూర్చొబెట్టి భారత్‌మాతాకి జై నినాదాలు చేశారు. దమ్మపేట గిరిజన గురుకుల కళాశాలలో బెలూన్‌లను ఎగురవేశారు. పామాయిల్ రైతులు వజ్రోత్సవ వేడుకలను జరిపి దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, తహశీల్దార్ స్వామి, ఎంపిడిఓ చంద్రశేఖర్, సిడిపిఓ జ్యోతి, సర్పంచ్ ఉయ్యాల చిన్నవెంకటేశ్వరావు, అబ్దుల్‌జిన్నా, ఎస్ఐ శ్రవణ్‌కుమార్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### స్కూటీ ఫల్టీ: దంపతులకు తీవ్ర గాయాలు

*కామేపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:*
ప్రయాణీస్తున్న స్కూటీ అదుపు తప్పి ఫల్టీకొట్టడంతో దంపతులు తీవ్రంగా గాయపడిన సంఘటన మద్రిగూడెం స్టేజీవద్ద శనివారం చోటు చేసుకుంది. మధిర నుండి కారేపల్లిలో చదువుతున్న కుమార్తెను చూసేందుకై తల్లిదండ్రులు కె.బాబు,సుహాసిని స్కూటీపై వెళ్లుతుండగా ఆర్‌అండ్‌బి ప్రధాన రహదారిలో గుంతలు భారీగా ఉండటంతో అదుపు తప్పి ఫల్టీకొట్టింది. దీంతో వారి ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారికి 108 ఇఎంటి కొండ ప్రసాద్, పైలెట్ రాయల రామారావు ప్రధమ చికిత్స చేసి మెరుగైనవైద్యం కోసం 108లో ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

### నేడు కొండాయిగూడెంలో గోదాం ప్రారంభం

**కామేపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:** నాబార్డ్ స్పెషల్ రీఫైనాన్స్ స్కీమ్ ప్యాక్స్ యాజ్ ఎంఎస్‌సి కింద నూతనంగా నిర్మించిన కామేపల్లి మండలం కొండాయిగూడెం సోసైటీ కార్యాలయ భవనము, గోదాంను రాష్ట్ర రావాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఆదివారం ఉదయం 9.35గంటలకు ప్రారంభిస్తారని సోసైటి అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, సిఇవో దొడ్డా ముత్తయ్య శనివారం తెలిపారు. పాలకవర్గ సభ్యులు, రైతులు, రైతు ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా పాల్గొంటారని తెలిపారు.

### నేడు పోటీ పరీక్షల అవగాహన సదస్సు

*కామేపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:*
బహుజన్ సమాజ్‌పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు బాదావత్ ప్రతాప్‌నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం ఇల్లందు పెన్షనర్ల భవన్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్న పోటీ పరీక్షల అవగాహన సదస్సును విజయవంతం చేయాలని బిఎస్‌పి కామేపల్లి మండల అధ్యక్షులు చిలుముల శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి మానుకొండ ఆనందరావు కోరారు. శనివారం .ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు.( పధాన పెంటర్‌లలో, కూడలిలలో ప్రదర్శించారు. విద్యార్థులు, నిరుద్యోగులు, విద్యావంతులు, యువజనులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సదవకాశంను వినియోగించుకోవాలని కోరారు. పోటీ పరీక్షలపై సంపూర్ణ అవగాహన కల్పించి చైతన్యపర్చుడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు సన్నద్ధం చేయుటకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపు మేరకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి అయిన్నట్లు తెలిపారు. సదస్సులో పాల్గొనే వారికి మధ్యాహ్నం భోజన సదుపాయంను కల్పించడం జరిగిందన్నారు. పోటీతత్వంను మరింతగా పెంపొందించుకోవటం, పోటీపరీక్షలపై సంపూర్ణ అవగాహన అలవర్చుకోవడం కొరకు ఈ సదస్సు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బుట్టి గోపి, మేదర వెంకన్న, చిప్పలపల్లి పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట




## పాలు,పండ్లు పంపిణీ



*దమ్మపేట రూరల్ ,ఆగష్టు13 ప్రభాతవార్త :*
యువకులకు భరోసాగా నిలుస్తూ, టిఆర్‌యస్ పార్టీలో యువజన నాయకులుగా పలువురి అభిమానాన్ని చాటుకుంటున్న సాయిల నర్సింహారావు తన జన్మదినోత్సవం సందర్భంగా వృద్దులకు, రోగులకు పాలు,పండ్లు పంపిణీ చేశారు. శనివారం ఆయన జన్మదినోత్సవం సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ టిఆర్‌యస్ నాయకులు జారె ఆదినారాయణ సమక్షంలో స్థానిక మండల కేంద్రంలో జన్మదిన కేక్‌కట్ చేసారు. మండలపల్లిలో పలు చోట్ల చర్చిలు, ప్రధాన రహదారుల కూడళ్ళు వద్ద యువ అభిమానులు కేక్‌కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా మ్రోగిస్తూ, డప్పులు, వాయిద్యాలతో జన్మదినోత్సవం జరుపుకోవడం యువకులకు ఆనందం కలిగించింది. కార్యక్రమంలో పర్వతనేని ప్రసాద్, ఈశ్వర్ చౌదరి, సురేష్, మధుబాబు, ధామస్, ముక్తేశ్వరరావు, క్రాంతి చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను తీర్చిన సర్పంచ్



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 13 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని వేదాంతపురం గ్రామ పంచాయతీలోని కొర్రాజుల వీధిలో నెలకొన్ని త్రాగునీటి సమస్యలను సర్పంచ్ పరిష్కరించడం జరిగింది. వీధిలో ఓ ఐదు గృహాలకు మంచినీరు సరఫరా జరగడం లేదని గ్రామ పంచాయతీ ఫిర్యాదు బాక్సులో రావడం జరిగింది. వెంటనే స్పందించిన సర్పంచ్ సోమిని శివశంకర్ ప్రసాద్ వెంటనే మరమ్మత్తులు చేపట్టారు. రెండు రోజులు శ్రమించి ఆయన కూడా స్వయంగా పనులు చేసి మంచినీటిని పునరుద్ధరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ సర్పంచ్‌గా సమస్యలను తెలపడం ద్వారా పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## క్రీడాకారులకు వాలీబాల్ పోటీలు



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 13 ప్రభాతవార్త:*
75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలలో భాగంగా మండలంలోని పలు గ్రామాల క్రీడాకారులకు వాలీబాల్ పోటీలను నిర్వహించారు. స్థానిక వ్యవసాయ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన క్రీడాపోటీలను స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, తహాశీల్దార్ చల్లా ప్రసాద్‌లు ప్రారంభించి క్రీడాకారులతో కలిసి సరాదాగా వాలీబాల్ ఆడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విద్యాధర్‌రావు, ఎంఇఓ కృష్ణయ్య, సర్పంచ్ నార్లపాటి సుమతి, ఎంపిఓ సీతారామరాజు, తెరాస నాయకులు సత్యవరపు సంపూర్ణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లిలో 75 మీటర్ల జాతీయ జెండాతో భారీ ర్యాలీ

కారేపల్లి, ఆగష్టు 13, ప్రభాతవార్త

స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా కారేపల్లిలో శనివారం 75 మీటర్ల జాతీయ జెండాతో విద్యార్దులు, అధికారులు ప్రజాప్రతినిదులతో భారీ ర్యాలీ నిర్వహించారు. కారేపల్లి పోలీస్‌స్టేషన్ నుండి సినిమా హాల్



ద్వారా ఎంపిడివో కార్యాలయం వరకు ఈ ర్యాలీ కొనసాగింది తెలంగాణ మైనార్టీ. కెజిబివి విద్యార్దులు అధికారులు ప్రజాప్రతినిధులు



ర్యాలీలో పాల్గొని జాతీయ స్ఫూర్తిని నింపే నినాదాలు చేస్తూ చైతన్యం కల్గించారు. ఈ సందర్బంగా నేతలు అధికారులు మాట్లాడుతూ నేటి తరానికి తెలియని స్వాతంత్ర్య ఘట్లాలను ఈ వజ్రోత్సవ వేడుకల ద్వారా అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. ప్రధానంగా గ్రామాలలో ప్రతి ఇంటికి జాతీయ జెండాను ఏర్పాటుచేసి కనివీని ఎరుగుని రీతిలో ఆయా పంచాయతీల పాలకవర్గాలు,ప్రజాప్రతినిధుల ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కోట రవికుమార్, ఎంపిడివో చంద్రశేఖర్, సిఐ అరీఫ్ అలీ ఖాన్, ఎంపివో రాజారావు, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, మండల తెరాస అధ్యక్షుల తోటకూరి రాంబాబు, ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్నలతో పాటు పలువురు



సర్పంచ్‌లు, గ్రామస్తులు పాఠశాలల ప్రత్యేక అధికారులు ఉపాధా ్యయ సిబ్బంది

# వైరాలో 75 సంవత్సరాల వజ్రోత్సవ మహా ర్యాలీ

వైరా,ఆగస్ట్13,ప్రభాతవార్త:

వైరా పట్టణంలో వైరా, మున్సిపాల్‌శాఖ, వైరా పోలీస్‌శాఖ, లయన్స్‌క్లబ్ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం, మత్స్యశాఖ, మిషన్ భగీరధ, మెప్మా, వైరా పట్టణం, రూరల్ ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధుల అందరి సంయుక్త సహకారంతో స్వతంత్ర భారతావని 75 సంవత్సరాల వజ్రోత్సవాలు జరుపుకుంటున్న వేళ శనివారం వైరా పట్టణంలో మధిర రింగు



రోడ్డు సెంటర్‌లోని ఇండోర్ స్టేడియం నుంచి మహా ర్యాలీని నిర్వహించారు. వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ ఇండోర్ స్టేడియం నుంచి పాత బస్టాండ్ సెంటర్ మీదుగా పెట్రోల్ బంక్ చేరుకుంది. మధిర రింగు రోడ్డు సెంటర్ చేరుకుంది. 75 నెంబర్ వచేనచ విధంగా విద్యార్ధిని, విద్యార్ధులు అన్ని రకాల డిపార్ట్‌మెంట్ నుంచి వచ్చిన ప్రజలు 75 ఆకారంలో నిల్చొని తమ యొక్క దేశభక్తిని చాటుకున్నారు. లయన్స్‌క్లబ్ వారిచే చేపట్టిన 200 మీటర్ల జాతీయ జెండా అందరిని ఆకర్షించింది. ప్రత్యేకంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రానయలీకి అన్ని విధాల సహకరించిన లయన్స్‌క్లబ్ సభ్యులను ఏసిపి రెహమాన్, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సురేష్ అభినందనలు తెలియజేశారు. ర్యాలీ అనంతరం క్రాస్ రోడ్డులో ఎమ్మెల్యే



రాములునాయక్ మాట్లాడుతూ ఎంతోమంది త్యాగ ఫలాలతో ఎంతోమంది మహానుభావుల జీవిత బలిదానాలతో ఆనాటి 200 సంవత్సరాలు పరిపాలించిన బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి ఎదురు నిలబడి సాధించుకున్న ఈ స్వతంత్ర భారత సామ్రాజనయంలో ఈ రోజు మనం ఈ త్యాగ ఫలాలను అనుభవిస్తున్నామని, అటువంటి త్యాగాలతో ఈనాడు మనం నిలబడి ఈ భారతావనిని కాపాడుకోవాలని, ఆనాటి దేశభక్తిని పెంపొందించుకొని రాబోయే రోజుల్లో భారతదేశ సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని, విశ్వజ్ఞాన కేంద్రంగా ఈ భారతదేశం నిలబడాలని, అందుకు ప్రతిఒక్కరూ తమవంతుగా కృషి చేయాలని అనాననరు. వజ్రోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులను ఆయన అభినందించారు. ఇదే స్ఫూర్తితో విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఏసిపి రెహమాన్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం, ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ, వైరా కమీషనర్ వెంకటపతిరాజు, లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ కాపా మురళీకీష్ణ, ఎంఈవో వెంకటేశ్వరరావు, వైరా పట్టణ, రూరల్ అధ్యక్షులు దార్న రాజశేఖర్, బాణాల వెంకటేశ్వరరావు, రాష్ట్ర దాల్‌మిల్ అసోసియేషన్ అధ్యక్షులు నంబూరు మధు, వైరా సిఐ సురేష్, ఎస్సై వీరప్రసాద్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ మిట్టపల్లి నాగేశ్వరరావు, మిషన్ భగీరధ అధ్యక్షులు మద్దెల రవి, మత్స్యశాఖ అధ్యక్షులు షేక్ రహీం, అఖిలపక్ష నాయకులు గోపాలరావు, పట్టణ నాయకులు మోటపోతుల సురేష్, అప్పం



సురేష్, కౌన్సిలర్లు బత్తుల గీత, ఏదునూరి పద్మజ, పవిత్రకుమారి, వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ కోటయ్య, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు చింతోజు నాగేశ్వరరావు, లగడపాటి ప్రభాకర్, వుంద్రు శ్యామ్‌బాబు, కిషన్‌రాయ్, తోటకూర శ్రీకాంత్, పెనుగొండ ఉపేందర్‌రావు, ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జున్‌రావు, ఏదునూతల బుచ్చిరామారావు, గొల్లమందల బాబు, మిట్టపల్లి సత్యంబాబు, చింతనిప్పు వెంకటయ్య, టీచర్ రామకృష్ణ, కాటేపల్లి రామకృష్ణ, నూకల వాసు, వజినేపల్లి చక్రవర్తి, మిట్టపల్లి నాగేశ్వరరావు, కెవి.సుబ్బారావు, చింతలపాటి, అబ్బూరి రమేష్, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రైవేటు స్కూల్ విద్యార్ధిని, విద్యార్ధులు, రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్ధులు, న్యూలిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్ధిని, విద్యార్ధులు, ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుకాచౌదరి జన్మదిన వేడుకలు

వైరా,ఆగస్ట్13,ప్రభాతవార్త:

మాజీ మంత్రివర్యులు రేణుకాచౌదరి జన్మదిన వేడుకలు ఘనంగా వైరాలో కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు పాల్గొని రేణుకాచౌదరి జన్మదిన కేక్‌ను కట్ చేయడం జరిగింది. రేణుకాచౌదరి కేంద్ర మంత్రిగా ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని, రేణుకాచౌదరి నిండు నూరేళ్ళు జీవించాలని, భవిష్యత్తులో వారు మరిన్ని పదవులను అలంకరించాలని కట్ల ఆశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రేచర్ల నాగేశ్వరరావు, కట్ల సంతోష్, ఐఎన్‌టియుసి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ వీరబాబు, ఐఎన్‌టియుసి జిల్లా కార్యదర్శి పానెం భాస్కర్, వెంపటి రంగారావు, వైరా మత్స్యశాఖ సొసైటీ డైరెక్టర్ గుడిమల్ల రత్తయ్య, యామాల భాస్కర్,



గుత్తికొండ సుదర్శన్, యామాల కిరణ్, అంబడిపూడి నాగరాజు, కట్ల శ్రీకాంత్, మోషన్, షేక్ అఫ్జల్, బండ్ల కృష్ణ, బోడా శ్రీను పాల్గొన్నారు.




## పేరుపల్లిలో జాతీయ జెండాతో పాదయాత్ర



కారేపల్లి, ఆగష్టు 13, ప్రభాతవార్త

75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో బాగంగా ఈనెల 8నుండి 22వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రమంలో శనివారం పేరుపల్లి పంచాయతీ సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు ఆద్వర ్యంలో ప్రజాప్రతినిదులు, గ్రామస్తులు జాతీయ పతాకాన్ని చేతబూని పాదయాత్ర నిర్వహించారు. దేశ స్వాతంత్ర్య ఉత్సవాలను నిర్వహించే క్రమంలో నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాస్‌రావు, ఉప సర్పంచ్ బుడిగె ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి భూక్యా నిరంజన్, మెడికల్ షాపు శ్రీనివాస్, పెద్దబోయిన సురేష్, రాయల శ్రీను, బుడిగె శ్రీను, రామారావు, ఎస్ నాగేశ్వరరావు, ఎం బాలాజీ, సిహెచ్ గురవయ్య,కోటేష్, శివ,సీత, పాల్గొన్నారు



## సకాలంలో రైతులు ఋణాలు రెన్యువల్ చేసుకోవాలి

కారేపల్లి, ఆగష్టు 13, ప్రభాతవార్త

పంటఋణాలు తీసుకున్న సంవత్సరం లోపు రైతులు ఋణాలను రెన్యువల్ చేసుకోవాలని ఎస్‌బిఐ మాదారం మేనేజర్ బి వెంకన్న, తెలిపారు మాదారం పంచాయతీ కార్యాలయంలో బ్యాంకు సంధ్యాశిబిరం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రెగ్యులర్‌గా ఋణాలను చెల్లించు కుంటూ రెన్యువల్ చేయించుకున్న మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్, ఉపసర్పంచ్ భాగం వెంకట అప్పారావు, రైతు వడ్డె వెంకన్నలను శాలువాతో సన్మానించారు బిఎం మాట్లాడుతూ పంట ఋణా లను రెన్యువల్ చేసుకోకపోతే రైతులకు ఇబ్బందులు ఏర్పడతాయన్నారు ఋణం తీసుకున్న రోజు నుండి ఏడాదిలోపు తక్కువ వడ్డీ వేసుకున్న క్రమంలో గడువు మించితే అదనంగా వడ్డీ బారం పెరిగిపోతుందన్నారు ఋణాల చెల్లింపులపై రైతుల్లో అవగాహన లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం రుణమాఫీ చేసిన వడ్డీ సొమ్మును మాత్రం రైతులే చెల్లించాల్సి ఉంటుందన్నారు సకాలంలో పంట ఋణాలను చెల్లించి బ్యాంకు ఉన్నతికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ పవన్‌కుమార , గ్రామ స్తులు కాకాని లక్ష్మినారాయణ, కిలారు వెంకటేశ్వర్లు, ఎస కె బందెల్లి,బట్టు నరసయ్య, మోతీలాల్, మన్నె వెంకటేశ్వర్లు, రవి, పాల్గొన్నారు.

## కేంద్రం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

కారేపల్లి, ఆగష్టు 13, ప్రభాతవార్త

ఎస్‌కెఎం జాతీయ సంఘం ఇచ్చిన పిలుపులో బాగంగా కారేపల్లిలో రైతుసంఘాల నాయకత్వంలో నల్లజెండాలతో నిరసన కార్యక్రమం శనివారం నిర్వహించారు. నేతలు మాట్లాడుతూ రైతాంగ ఉద్యమానికి తలొగ్గిన ప్రభుత్వం నల్లచట్టాలను రద్దుచేస్తామని పంటల బీమా అమలుచేస్తామని విద్యుత్ బిల్లులను ఉపసంహరించుకుంటామని ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేసారు. అయితే కేంద్రం రైతులకు ద్రోహం చేస్తూ పార్లమెంటులో బహుళజాతి కంపెనీలకు తాకట్టు పెట్టే విధంగా కొత్తరకం బిల్లులు ప్రవేశపెడుతుందన్నారు. 2022 అడవి సం రక్షణ పేరుతో 20లక్షల మంది గిరిజనులను అడవులనుండి వెళ్లగొట్టడానికి కొత్త చట్టాలను ప్రవేశపెడుతుందన్నారు ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో మృతి చెందిన రైతులకు రూ. 25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో కె నాగేశ్వరరావు, కె నరేంద్ర, వజ్జా రామారావు, వై ప్రకాష్, గడ్డం వెంకన ్న కావేటి నాగేశ్వరరావు, వి నరసింహారావు, పూనెం

# తల్లాడలో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ర్యాలీ విజయవంతం



తల్లాడ, ఆగష్టు 13, ప్రబాతవార్త

వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన సామూహిక ర్యాలీ విజయవంతం అయింది. ఉదయం పాఠశాల విద్యార్థులతో పాటు కోలాట బృందం నృత్యాలు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది.హమాలీ కార్మికులు వ్యవసాయ అనుబంధ కార్మికులు, మెకానిక్‌లు,అ ఒగన్వాడీ సిబ్బంది సంయుక్తంగా పాల్గొనటంతో ర్యాలీ విజయవంతం అయింది. రెండురోజుల నుండి ప్రచారం విస్తృతంగా చేయడంతో అధికారుల కృషి ఫలించింది. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపిపి దొడ్డా శ్రీను, జడ్పిటిసి దిరిశాల ప్రమీల, రెడ్డం వీర మోహనరెడ్డి, డి వెంకట్‌లాల్, ఎండివో బి రవీంద్రారెడ్డి, ఎస్‌ఐ సురేష్, వైద్యాధికారి డాక్టర్ వి నవ్యకాంత్, ఎవో ఎండి తాజుద్దీన్, సర్పంచ్‌లు పొట్టేటి సంధ్యారాణి,చల్లా తిరుమలాదేవి. కొండపల్లి శ్రీదేవి. కె.నాగేశ్వరరావు, రేజంర్ అరవింద్, దామోదరప్రసాద్, శీలం కోటారెడ్డి, బద్దం నిర్మల, జొన్నలగడ్డ కిరణ్, సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి,ట్రాన్స్‌కో ఎడిఇ ఖాదర్‌బాబా, లయన్స్‌క్లబ్ సభ్యులు

# జవాన్ బత్తుల వేణుగోపాల్‌కు సన్మానం



తల్లాడ, ఆగష్టు 13, ప్రబాతవార్త

తల్లాడ దొడ్డా కృష్ణయ్య భవనంలో జై జవాన్, జై కిసాన్ పిలుపులో బాగంగా దేశరక్షణ కోసం పనిచేసిన తల్లాడ మండలానికి చెందిన జవాన్ బత్తుల వేణుగోపాల్‌ను తల్లాడ రైతు సంఘం మండల కమిటి సన్మానించింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ 75 సంవత్సరాల వజ్రోత్సవాల సందర్భంగా నేడు దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను ఎదురొడ్డి పనిచేస్తున్న వారికి ఇవ్వాల్సిన అత్యాధునిక బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌లను ఇచ్చే దాని కోసం ప్రబుత్వం వెనుకాడుతుందని ప్రజల పన్నుతో వచ్చిన సొమ్మును పనిచేస్తున్న జవాన్లకు కాకుండా కార్పోరేట్లకు కట్టబెడుతున్నారని,రక్షణ వ్యవస్థలోకి అగ్నిపథ్ పథకం తీసుకోచ్చి కాంట్రాక్టు పద్దతిలో నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని అగ్నిపథ్‌ను రద్దుచేసి ఖాళీగా ఉన్న సైనిక పోస్టులను పాత పద్దతిలో పూర్తిచేయాలని డిమాండ్ చేసారు 378 రోజుల పోరాట ప లితంగా హామీ ఇచ్చి అమలు చేయడం విస్మరించిందని కరోనా సమయంలో దేశాన్ని కాపాడిన జవాన్లను, రైతులను ప్రభుత్వం విస్మరించిందన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం కుల మత ప్రాంతీయ బేధాలను రెచ్చగొట్టి అందరూ మహానుబావుల ప్రాణత్యాగాల ఫలితంగా వచ్చిన స్వాతంత్ర్యాన్ని అపహాస్యం చేస్తుందని లౌకిక రాజ్యాంగానికి తూట్లు పొడుసు _ందని అన్నారు ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల బారతి, రైతు సంఘు రాష్ట్ర నాయకులు తాతా బాస్కర్‌రావు,జిల్లా నాయకుల సేలం సత్యనారాయణరెడి , అయినాల రామలింగేశ్వరరావు, నాయకులు సేలం పకీరమ్మ, కల్యాణపు కృష్ణయ్య, మల్లవరం మాజీ సర్పంచ్ మేడి సీతారాములు, వ్యకాస నాయకులు ఆదూరి జీవరత్నం, ముచింతల చెన్నయ్య, బత్తుల పెదవేలాద్రి, చల్లా నాగేశ్వరరావు, మేడి కృష్ణయ్య పాల్గొన్నారు

# స్వతంత్ర వజ్రోత్సవ భారీ ర్యాలీ



సత్తుపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త:

భారత స్వతంత్ర వజ్రోత్సవ వేడుకలలో భాగంగా శనివారం జాతీయ పతాకాలను చేత బూని జై జవాన్ ... జై కిసాన్ ...భారత్ మాతాకి జై అంటూ విద్యార్థినీ, విద్యార్థులు, పలు స్వచ్ఛంద సంస్థలు,ప్రభుత్వ శాఖల అధికారులు కోలాటాలు, కొమ్ము డ్యాన్స్‌ల మధ్య ఈ వజ్రోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగింది. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో స్థానిక జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణ వద్ద ఈ ర్యాలీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రారంభించారు. ఈ ర్యాలీలో 1 కి. మీటరు జాతీయ జెండా చేత బూని వేలాది మంది విద్యార్థులు, పలు సన్వచ్ఛంధ సంస్థలు, సుమారు 75 మోటార్ సైకిళ్లపై డిగ్రీ కళాశాల ప్రధాన రహదారి మీదుగా పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ సుభాష్ చంద్రబోస్ రింగ్ సెంటర్ మీదుగా కాకర్ల పల్లి రింగ్ సెంటర్ వరకు అక్కడ నుంచి తిరిగి సుభాష్ చంద్రబోస్ రింగ్ సెంటర్ వరకు కొనసాగింది. ర్యాలీలో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు 15 రోజుల పాటు జరిగే వజ్రోత్సవ వేడుకలలో భాగంగా పుర పాలక సంఘం, పట్టణ ప్రజలు, విద్యా సంస్థలు, స్వచ్ఛంధ సంస్థలు, ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది సహకారంతో ఈ వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలు జాతీయ భావంతో ఈ ర్యాలీ వద్దకు చేరుకొని ఇరువైపులా జాతీయ జండాలు పట్టుకొని దేశ భక్తిని చాటారు. ర్యాలీలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వాటర్ బాటిల్స్, పలు చోట్ల పలు స్వచ్ఛంధ సంస్థలు వాటర్ ప్యాకెట్లను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.

## కల్లూరుకు చేరిన "ఆజాదీ కా గౌరవ్" పాదయాత్ర



కల్లూరు, ఆగష్టు 13, ప్రభాతవార్త

ఏఐసిసి, టిపిసిసి పిలుపు మేరకు ఖమ్మం జిల్లా అగ్ర నాయకులు, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు ఆధ్వర్యలో స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా చేపట్టిన కూసుమంచి నుంచి వియం. బంజర్ వరకు 75 కిలోమీటర్ల ఆజాదీ కా గౌరవ్ పాదయత్ర శనివారం కల్లూరు మండలం హనుమతండా గ్రామంకు చేరుకుంది.

ఈ సందర్భంగా భారీ జన సందోహంతో వారికి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, జిల్లా స్థాయి నాయకులు, మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎంపిటిసి, సర్పంచ్‌లు, కార్యకర్తలు, అభిమానులు భారీ స్థాయిలో హాజరై పాదయాత్రని విజయవంతం చేశారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తల్లాడ, ఆగష్టు 13, ప్రబాతవార్త

తల్లాడ విద్యుత్ సబ్‌స్టేషన్ లో మరమ్మత్తుల దృష్ట్యా 14న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇఇ రాజేష్ తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలు, పరిశ్రమలకు అంతరాయం కలుగుతుందని చెప్పారు.

## కిష్టారం ఓసీని సందర్శించిన జీఎం

సత్తుపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త:



సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం ఓసీని కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ సీహెచ్. నర్సింహారావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఓసీలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి మరియు రక్షణ వంటి విషయాలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కిష్టారం ఓసీ ప్రాజెక్టు అధికారి ఎంవి. నర్సింహారావు, మేనేజర్ వెంకటేశ్వరరావు, ఎస్టేట్ అధికారి శెట్టి, ఏరియా రక్షణ అధికారి సదానందం, పర్సనల్ అధికారి విజయ్ సంధీప్‌లు ఉన్నారు.




## భావితరాలకు కాంగ్రెస్ విధానాలే శ్రీరామరక్ష



తల్లాడ, ఆగష్టు 13, ప్రబాతవార్త

బావితరాలకు కాంగ్రెస్ పార్టీ విధానాలే శ్రీరామరక్ష అని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. పాలేరు నుండి ప్రారంభమైన పాదయాత్ర శనివారం ఆర్వీ గార్డెన్‌నుండి రేజర్ల, నూతన్‌కల్, మల్సూరుతండా, రంగంబంజర గ్రామానికి చేరుకుంది ఈ సందర్భంగా వివిధ గ్రామాలలో కాంగ్రెస్ కార్యకర్తలు పాదయాత్ర బృందానికి నాయకత్వం వహించిన భట్టి, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్‌కు స్వాగతం పలికిన అనంతరం నూతన్‌కల్‌లో మహిళలు హారుతులు పట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం,రాష్ట్రంలో ఉన్న రెండు ప్రబుత్వాలు అవకాశవాద రాజకీయాలు చేస్తూ కాంగ్రెస్‌ను ఇరుకున పెట్టేందుకు కృషి చేస్తున్నాయని అయినా వరంగల్‌లో డిక్లరేషన్‌ను అమలు చేయడం ద్వారా రెండు పార్టీలకు పుట్టగతులు లేకుండా చేస్తామని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో రెండుపార్టీలకు బుద్ది చెప్పి సోనియా నాయకత్వంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం తీసుకరావడం కార్యకర్తలు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి అద్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల శిరీష, మండల అధ్యక్షులు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి, చిత్తలూరి రమేష్,రవీందర్, కటికి కిరణ్‌కుమార్, అంజయ్య, గుండ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గ్రామసేవకుల సమ్మెకు ఆరోగ్య సిబ్బంది సంఘీభావం



తల్లాడ, ఆగష్టు 13, ప్రబాతవార్త

గ్రామసేవకులు చేపట్టిన సమ్మె శనివారం 20వ రోజుకు చేరటంతో ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, సంఘీబావం ప్రకటించి మద్దతు తెలిపారు. ఓ వైపు విఆర్‌ఎల సమ్మెకు ప్రభుత్వం తలొగ్గి వివరాలు సేకరిస్తుండగా రెండురోజుల నుండి గ్రామసేవకులకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుండటంతో ఆ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేసారు.

## సుశీలమ్మకు నివాళులర్పించిన వివిధ పార్టీల నేతలు

తల్లాడ, ఆగష్టు 13, ప్రబాతవార్త



తల్లాడ మండలంలోని అన్నారుగూడెంకు చెందిన తెరాస నాయకులు పొన్నం కృష్ణయ్య, మాతృమూర్తి సుశీలమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న తెరాస పార్టీ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, కొమ్మినేని వెంకటేశ్వరరావు, దుండేటి వీరరెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, సర ్పంచ్ నల్లమోతు మోహన్‌రావు, తెదెపా మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపిపి చల్లా రంగయ్య, తదితరులు ఆమె మృతదేహంపై పూలమాలలు ఉంచి నివాళులు అర్పించారు కుటుంబసభ్యులకు ప్రగాడ సానుభూతి వ్యక్తం చేసారు ఈ కార యక్రమంలో తుమ్మలపల్లి నరేష్, వెర్రి నరసింహారావు, తాళ్ల జోసెఫ్, చల్లగుండ్ల కృష్ణ, షేక్ యాకూబ్‌పాషా తదితరులు

# స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

## భారీ వజ్రోత్సవ ర్యాలీ

*నేలకొండపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:*

స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుదామని నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య వెల్లడించారు. 75 ఏళ్ళ స్వతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విస్వప్తాహ వేడుకలలో భాగంగా శనివారం నేలకొండపల్లి నందు వివిద ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువతీ,యువకులు, గ్రామస్తులతో కల్సి భారీ (ఫ్రీడమ్‌రన్) ర్యాలీని నిర్వహించారు. ఈ భారీ ర్యాలీని నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య జాతీయ జండా ఊపి ప్రారంభించారు. స్దానిక పిఎస్సా ర్ సెంటర్ నుంచి వారు జాతీయ జండాలు చేతబట్టి నినాధాలు చేస్తూ గ్రామ వీధులలో ప్రదర్శన నిర్వహించారు. జై భారత్,



జైజై భారత్, భారత్‌మాతాకు జై అంటూ వారు నినాధాలు చేస్తూ ప్రదర్శన జరిపారు. అనంతరం స్దానిక పిఎస్సా ర్ సెంటర్ నందు వారు జాతీయ జండాలతో మానవహారం ఏర్పాటు చేసారు. ఈ సందర్బంగా దేశభక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమం లో నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్యతో పాటు ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, స్దానిక ఎస్సై జి.స్రవంతి, మండల వ్యవసాయశాఖ అధికారి ఎస్‌వికే నారాయణరావు, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, ఎంపిటిసి మెంబర్‌లు బొడ్డు బొందయ్య, దోసపాటి కల్పన, శీలం వెంకటలక్ష్మి, మండల ఇజిఎస్ ఏపివో ఆర్.సునీత, ఐకేపి ఏపిఎం బి.అశోకరాణి, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మండల పరిషత్ సూపరిండెంట్ బండి భాస ్కరరావు, టైపిస్టు హుస్సేన్, స్దానిక ప్రముఖులు వంగవేటి నాగేశ్వరరావు, దోసపాటి చంద్రశేఖర్, వజ్జా శ్రీనివాసరావు, గొలుసు రవి, మైసా శంకర్, కొండా కనకప్రసాదు, ఎండి జమాల్, పగిడికత్తుల రాంబాబు, కైలాసపు వెంకటేశ్వర్లు, సామాల కోటేశ్వరరావు, కడియాల నరేష్, గుడిపాటి ముక్కంటి, ఐకేపి సిబ్బంది, ఆశా వర్కర్‌లు, వివిద ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూం పంపిణీ

*ఖమ్మం రూరల్, ప్రభాతవార్త :*

ఇండ్లులేని నిరుపేదలకు తెలంగాణ సిఎం కేసిఆర్ చేపట్టిన డబల్ బెడ్ రూం వారికి వరంగా మారాయి. మండలంలోని పొలేపల్లి గ్రామంలో నిర్మాణం పూర్తియిన 55 డబల్ బెడ్ రూం ఇండ్లను శనివారం రూరల్ తహసిల్ధార్ సుమా అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటిగా 106



మంది లబ్ధిదారుల జాబితాను తయారుచేయటం జరిగిందన్నారు. స్థానికంగా ఏమి లేని



నిరుపేదలను గురి _ంచి ఇండ్లను మంజూరుచేశామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరత్నం, డిప్యూటి తహసిల్ధార్ కరుణశ్రీ, ఎస్సై శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సైనికులకు ఘన సన్మానం

*వైరా,ఆగస్ట్13,ప్రభాతవార్త:*

నేడు రక్షణ రంగంలో కాంట్రాక్ట్ పద్ధతిలో సైనిక రిక్రూట్‌మెంట్ వ్యవసాయ రంగంలో కార్పొరేట్ సంస్థల ఒప్పంద సేద్యంకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో భారతదేశాన్ని రక్షించుకునేందుకకు ప్రజలు చైతననయం కావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అనాననరు. శనివారం మాజీ సైనికులు అమరనేని మురళి, నరేంద్రచారిలను ఘనంగా సన్మానం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం సంయుక్త కిసాన్ మోర్చాకు వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయడం జరుగుతుందని అన్నారు. అగ్నిపథ్ నిరుద్యోగ యువతకు షాక్ ఇచ్చిందని, విద్యుత్ సవరణ బిల్లు వ్యవసాయానికి షాక్ ఇస్తుందని కరెంటు సరఫరా లైన్‌లు ప్రైవేటు సంస్థలు చేతులకు అప్పగించేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గాంధి నాయకత్వంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం పోరాటం చేస్తే గాంధిని చంపిన గాడ్సే వారసులు



చేతిలో దేశం నాశనం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కిలారు శ్రీనివాసరావు, గొల్లపూడి ప్రకాశరావు, దేవభక్తిని నర్సింహారావు, యనమదినద రామకృష్ణ, సంక్రాంతి చంద్రశేఖర్, రమణరెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు కుట్టుమిషన్‌లు వితరణ

*వైరా,ఆగస్ట్13,ప్రభాతవార్త:*

వైరా లయన్స్‌క్లబ్, లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిరుపేద మహిళలు బోడా ఇందిర, పటాన్ జైహిదా బేగం, వీసం అన్నపూర్ణ, కర్నాటి భద్రావతికి కుట్టుమిషన్‌లు అందించారు. లయన్ కట్టా కృష్ణార్జున్‌రావు, స్వరూపరాణి దంపతుల మనువడు హ్రిషి యువన్ పుట్టినరోజు న అందించారు. ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి మెంబర్ పుట్టినరోజు, పెళ్లిరోజులకు తమ సహాయ సహకారాన్ని అందించి సమాజానికి తోడ్పడాలని అన్నారు. కుట్టుమిషన్‌లు అందించిన ధాతలను సభ్యులు అభినందించారు. అనంతరం కాటంనేని శ్రీహర్ష, స్నేహిత దంపతుల కుమారుడు పుట్టినరోజు సందర్బంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, గ్రేట్ విజన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌గౌడ్, సెక్రటరీ తోటకూర శ్రీకాంత్, కోశాధికారి కిషన్‌రాయ్, జిఎస్‌టి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్,



జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు, లయన్స్ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు, మైక్రో క్యాబినెట్ కమిటీ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, మిట్టపల్లి సత్యంబాబు, కెవి.సుబ్బారావు, పెనుగొండ ఉపేందర్‌రావు, మిట్టపల్లి నాగి, చింతనిప్పు వెంకటయ్య, అన్నదాత వెంకటేశ్వరరావు,బోళ్ళ గంగారావు తదితరులు పాల్గొన్నారు.

### పొంగులేటి కుమార్తె వివాహ

## ఆహ్వాన పత్రికలు పంపిణీ

**కామేపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:** మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమార్తె సప్నిరెడ్డి వివాహ ఆహ్వాన పత్రికలు పండితాపురం గ్రామంలో డిసిసిబి డైరెక్టర్,మాజీ జడ్‌పిటిసి మేకల మల్లిబాబుయాదవ్ ఆధ్వర్యంలో శనివారం సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శుభలేఖలు,గోడ గడియారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ బి.శేఖర్ యాదవ్,మేకల లక్ష్మీనారాయణయాదవ్ ,రాయల శంకర్‌రావు, రామకృష్ణ, భార్గవ్, వెంకన్న, ప్రసాద్,నాగరాజు, వెంకటేష్,కోటేశ్వరావు,సాయి,వినయ్,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్లలో వజ్రోత్సవ ర్యాలీ

*కామేపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:*



ముచ్చర్ల గ్రామంలో శనివారం ర్యాలీ నిర్వహించారు.సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ,పంచాయతీ కార్యదర్శి బి.రవికుమార్ సారధ్యంలో గ్రామపుర వీధుల్లో ర్యాలీ నిర్వహిం చారు.( పతి ఒక్కరు దేశభక్తిని చాటాలని పిలుపు నిచ్చారు. .ప్రతి ఒక్కరుతమ ఇంటిపై జాతీయ జెండాను కట్టాలని కోరారు.ఈ ర్యాలీలో మూడ్ మహేందర్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## భట్టి విక్రమార్కను కలిసిన ఎంపిటిసి వాసవి



*నేలకొండపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:*

ఆజాదికా గౌరవ్‌యాత్ర పేరిట పాదయాత్ర చేస్తున్న సిఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్కను శనివారం వైరా పట్టణం నందు నేలకొండపల్లి మండల కాంగ్రేస్ మహిళా అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి మర్యాద పూర్వకంగా కల్సి పుష్పగుచ్ఛం అందచేసారు. పాదయాత్ర విజయవంతం కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు, జిల్లా మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, యువజన కాంగ్రేస్ నాయకులు యడవల్లి నాగరాజు, అనంతు నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపురంలో తిరంగ ర్యాలీ

*వైరారూరల్,ఆగస్ట్13,ప్రభాతవార్త:*



ఖానాపురం గ్రామంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్ శనివారం ర్యాలీ ప్రారంభించారు. ర్యాలీకి, తెలంగాణ ప్రభుత్వం ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తుందని, తమ గ్రామంలో అన్ని కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్తానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో మహా ర్యాలీ

*వైరా,ఆగస్ట్13,ప్రభాతవార్త:*



వైరా వేలాది మంది విద్యార్థిని, విద్యార్థులకు, వందలాది మంది ప్రజలు స్వతంత్ర దినోత్సవ వజ్రోత్సవ ర్యాలీని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వరరావు, ఎస్టిఇయు జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి దొడ్డా వరప్రసాదరావు, పిఆర్‌టియు బాధ్యులు సత్యనారాయణ, యుటిఎఫ్ బాధ్యులు అమడాల సుధాకర్, రామకృష్ణ, టిఎస్‌యుఎస్ బాధ్యులు పాలకుర్తి జాన్, ఎస్‌టిఎఫ్ నాయకులు మన్సూర్, ప్రకాశం, పెనుగొండ ఉపేందర్‌రావు పాల్గొన్నారు.

### త్రివర్ణ పతాకం రెపరెపలు

మండలంలోని ప్రతి ఇంటిపై వాళ్ళు జాతీయ జెండాను ఎగరవేసి భారతదేశ ఐక్యతను చాటారు. ఇంటిపై వాడవాడలా వైరాలో ప్రతి వార్డుల్లో ప్రతి ఇంటికి ఎగరవేశారు. 75 స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మాకు మేము ప్రతిఒక్కరూ ఇంటిపై జాతీయ జెండా ఎగరడం ఎంతో గర్వకారణమని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## యూత్ క్లబ్ మెంబర్లకు యువజన సంఘాలపై అవగాహన

*పెనుబల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త*

నెహ్రూ యువ కేంద్ర ఖమ్మం (ఎన్‌వైకెఎస్) వైసిడిసి యూత్ క్లబ్ అభివృద్ధి ప్రచారం వియం. బంజర్ గ్రామంలో శనివారం నిర్వహించారు. కల్లూరు – పెనుబల్లి (బ్లాక్) వాలంటీర్ చెక్కిలాల సాయిచైతన్య ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా, వైసిడిసి నిర్వహించి వచ్చిన యూత్ క్లబ్ మెంబర్లకు యువజన సంఘాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, సర్పంచ్ పంతులి, ౖ ఆత్మ డైరెక్టర్ వంగా గిరిజాపతి, బీసీ సెల్ పెనుబల్లి మండల అధ్యక్షులు వంగా దామోదర్, రంగారావు, వంగా సుభాష్ గౌడ్, చెక్కిలాల వంశీ, మిద్దే సాయిసుధీర్, వంగా నాగేందర్, బెజవాడ సాయి, బజ్జూరి వంశీ, కెటిఎం సాయి తదితరులు పాల్గొన్నారు.

